ప్రజాశక్తి

గురువారం 6 జులై 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

దేవికాబాయికి న్యాయం జరిగే వరకు..

అండగా ఉంటాం..

- రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు
- వడిత్యా శంకర్‌నాయక్

దేవికాబాయిని పరామర్శిస్తున్న వడిత్యా శంకర్‌నాయక్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఏఎన్ఎంను వేధింపులకు గురి చేసి.. ఆత్మహత్య యత్నానికి కారకుడైన పుల్లలచెరువు ప్రభుత్వ వైద్యశాల డాక్టర్‌ను సస్పెండ్ చేసి.. సమగ్రంగా విచారణ జరపాలని ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్య శంకర్‌నాయక్ డిమాండ్ చేశారు. పుల్లలచెరువు మండలంలోని నాయుడు పాలెం పీహెచ్చీలో ఏఎన్ఎంగా విధులు నిర్వర్తిస్తున్న ఆంబోతు దేవికాబాయిని డాక్టర్ కంచర్ల నాగార్జునగౌడ్ వేధింపులకు గురిచేస్తుండటంతో ఆమె ఈ నెల 3న నాయుడిపాలెం హెల్త్ సబ్ యాంటీబయాటిక్ సిరప్ మోతాదుకు మించి సేవించి ఆత్మహత్యా యత్నం చేసిన విషయం విదితమే.. ఈ కేసు పూర్వపరాలు తెలుసుకోవటానికి ఎస్టీ కమిషన్ సభ్యుడు బుధవారం యర్రగొండపాలెం వచ్చి.. ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న దేవికాబాయిని పరామర్శించారు. ఘటనా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 11 సంవత్సరాలుగా నాయుడుపాలెం హెల్త్ సబ్ సెంటర్లో ఏఎన్ఎంగా విధులు నిర్వర్తిస్తున్న దేవికాబాయిని డాక్టర్ ఎనిమిది నెలలుగా వ్యక్తి గతంగా, మాసికంగా, లైంగికంగా వేధిస్తున్నారని తన విచారణలో తెలిసిందన్నారు. ఇటువంటి సంఘటనలను ఎదుర్కోవటానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎస్టీ కమిషన్‌ను ఏర్పాటు చేసిందని, ఎక్కడైనా ఫిర్యాదులు వచ్చినట్లయితే వెంటనే అక్కడికి వెళ్లి బాధిత గిరిజనులకు అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. దేవికాబాయి ▶ 2లో

ముసునూరు సీఫుడ్స్‌లో..

16 మందికి తీవ్ర అస్వస్థత

- అమ్మోనియం గ్యాస్ లీకేజే కారణం!
- జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న బాధిత యువతులు
- బాధితులంతా ఇతర రాష్ట్రాలకి చెందిన వారు
- గ్యాస్ లీకేజీ కారణం కాదన్న కలెక్టర్
- సమగ్ర విచారణ జరిపించాలని సిఐటియు డిమాండ్

ప్రజాశక్తి-జరుగుమల్లి

మండలంలోని వావిలేటిపాడులో ఉన్న మున్నంగి సీఫుడ్స్‌లో అమ్మోనియం లీకేజీ కారణంగా 16 మంది యువతులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. బుధవారం ఉదయం 5 గంటల నుంచి సీఫుడ్స్‌లో పనిచేస్తున్న యువతులు ఒక్కొక్కరుగా అస్వస్థతకు గురై.. ఇబ్బంది పడ్డారు. ఈ 16 మందినీ కంపెనీ యాజమాన్యం ఒంగోలు రిమ్స్‌కు తరలించింది. వీరి ఒళ్లు విపరీతమైన వేడితో కాలిపోతోంది. బుధవారం రాత్రికి 15 మంది డిశ్చార్జి అవుతారని అధికారులు ప్రకటించినా.. ఇంకా వాళ్లు పూర్తిగా కోలుకోలేదని అక్కడి వైద్యులు చెప్పారు. వీరి అస్వస్థతకు అమ్మోనియం గ్యాస్ లీకేజీ కారణం కాదని, వైరల్ ఇన్‌ఫెక్షన్ వల్లే వీళ్లు ఇబ్బంది పడ్డారని కలెక్టర్ దినేష్‌కుమార్ ప్రకటించారు.

మున్నంగి సీఫుడ్స్‌లో ఒడిశా, బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ ఇలాంటి రాష్ట్రాలకు చెందిన మహిళలు కూడా పనిచేస్తున్నారు. వీరిలో 16 మంది 20 సంవత్సరాల లోపు యువతులు బుధవారం ఉదయం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. విషయం తెలుసుకున్న యాజమాన్యం అస్వస్థతకు గురైన 16 మందిని ఒంగోలులోని జీజీహెచ్‌కు తరలించారు. మున్నంగి సీఫుడ్స్ కర్మాగారాన్ని వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు, శింగరాయకొండ సిఐ రంగనాథ్, జరుగుమల్లి యస్ఐ వెంకటేశ్వరరావు, తహశీల్దార్ ఉషారాణి పరిశీలించారు. వీరితో పాటు మత్స్యశాఖ జెడి చంద్రశేఖరరెడ్డి, మత్సశాఖ ఏడి వర్షిని, పొల్యూషన్ కంట్రోలు అధికారి రాఘవరెడ్డి సందర్శించి.. సీ ఫుడ్ కర్మాగారంలోని పరిస్థితులను పరిశీలించారు.

బాధిత యువతులను పరామర్శిస్తున్న సిఐటియు, కెవిపిఎస్ నాయకులు

అమ్మోనియం లీకేజీ కారణం కాదు..

మున్నంగి సీఫుడ్స్‌లో పనిచేస్తున్న ▶ 2లో

ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు

- అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు
- కలెక్టర్ రంజిత్ బాషా

సర్టిఫికెట్ అందజేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చీరాల

ప్రజల వద్దకు ప్రభుత్వ సేవలు తీసుకువెళ్లడమే జగనన్న సురక్ష లక్ష్యమని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా అన్నారు. చీరాల మండలం, దేవాంగ పురి గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, విశిష్ట అతిథులుగా శాసనసభ్యులు కరణం బలరామకష్ణమూర్తి, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన పేదలందరికీ అందించడానికి ప్రభుత్వం కృషి ▶ 2లో

వెంకాయమ్మను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి

వెంకాయమ్మ కుటుంబానికి

న్యాయం జరగకుంటే ఆందోళన

▲ 8లో

శ్రద్ధాంజలి

మంచికి మారుపేరు, సహనశీలి,
మానవత్వం, పెద్దరికం
మూర్తీభవించిన మహోన్నత వ్యక్తిగా
చిరునవ్వుల పలకరింపులతో
అందరి హృదయాలలో సుస్థిర స్థానం
పొందిమాకు ఆదర్శంగా నిలిచి
మీరు మానుండి దూరమైన
మీ మధురస్మృతులు ప్రతిక్షణం మా మదిలో
మెదులుతూనే ఉంటాయి.
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని
ఆ దేవుని ప్రార్థిస్తూ...
మీ దివ్య ఆశీస్సులతో మరియు
మీ తీపి జ్ఞాపకాలతో....

కీ.శే. పంగులూరి ప్రసాదరావు గారు
PLR సంస్థల అధినేత
జననం : 15-10-1960 మరణం : 05-07-2023

అంతిమయాత్ర : ఒంగోలు లోని చెన్నకేశవ నగర్ నుండి
తేది : 06-07-2023 గురువారం ఉదయం 9 గంటలకు ప్రారంభం...

ఇట్లు :
PLR అన్వేష్, మరియు కుటుంబసభ్యులు
PLR METALS

ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు

(మొదటిపేజీ తరువాయి)

చేస్తుందని, 35 రకాల సంక్షేమ పథకాలకు అర్హులైన వారం దరికీ అందిస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 40 వేల సర్టిఫికెట్లు ప్రజలకు అందిస్తున్నామన్నారు. చీరాల మండలంలో 12 వేల సర్టిఫికెట్లు పంపిణీ చేశామన్నారు. ముఖ్యంగా జనన ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా అందిస్తున్నామన్నారు. కౌలురైతులకు మేలు కలిగించేలా సిసిఆర్‌సి కార్డులు ఇస్తున్నామని వివరించారు. గతంలో నివాస ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలంటే ఎంతో ప్రయాస, సమయం వెచ్చించాల్సి ఉండేదన్నారు. ఈ ఇప్పుడు ఆ సమస్యల లేకుండా నేరుగా ఇంటి వద్దకే ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం దేవాంగపురి గ్రామ సచివాలయం పరిధిలో 11 అంశాలకు చెందిన 2,400 ధ్రువీకరణ పత్రాలను కలెక్టర్ రంజిత్ బాషా, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకష్ణమూర్తి చేతుల మీదుగా ప్రజలకు అందజేశారు. తదుపరి రైతులకు 50 శాతం రాయితీపై వివిధ రకాల విత్తనాలను అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జిల్లా రవాణాశాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, తహసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో నేతాజీ, జెడ్పిటిసి పి అరుణ, అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

16 మందికి తీవ్ర అస్వస్థత

(మొదటిపేజీ తరువాయి)

కార్మికులు ఎవరికీ ప్రాణాపాయం లేదని కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్మికుల అస్వస్థతకు అమోనియం లీకేజీ కారణం కాదని వెల్లడించారు. 16 మంది కార్మికులలో వైరల్ ఇన్ఫెక్షన్ లక్షణాలున్నట్లు తెలిపారు. ఎవరికీ ప్రాణాపాయం లేదన్నారు. బుధవారం సాయంత్రానికే 15 మందిని డిశ్చార్జ్ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. మరొకరికి జ్వరం ఎక్కువగా ఉండడంతో అబ్జర్వేషన్లో పెట్టారన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

ఒంగోలు కలెక్టరేట్: గ్యాస్ లీకేజీ కారణంగా అస్వస్థతకు గురైన మహిళలు ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చేరారు. కార్మికుల ఆరోగ్య పరిస్థితిని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ ఆరా తీసి మెరుగైన వైద్యం అందించాలని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.భగవాన్ నాయక్‌ను ఆదేశించారు. అనంతరం జిజిహెచ్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ ఆక్వా కంపెనీలో పనిచేస్తూ అస్వస్థతకు గురై జిజిహెచ్ లో జాయిన్ అయిన మహిళా కార్మికులకు మెరుగైన వైద్యం అందించామని తెలిపారు. వీరి ఆరోగ్యం గురించి కలెక్టర్ దినేష్ కుమార్ వివరాలు అడిగి తెలుసుకున్నారని, వారికి మంచి వైద్యం అందించాలని ఆదేశించారని తెలిపారు. వారి ఆరోగ్యం గురించి స్వయంగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారన్నారు. జ్వరంతో బాధపడుతున్న కార్మికులందరికీ అన్ని రకాల పరీక్షలు నిర్వహించామని, ఈ సి జి పరీక్షలు కూడా చేశామన్నారు. పూర్తిగా ఆరోగ్యం కుదుటపడిన తరువాత డిశ్చార్జ్ చేస్తామన్నారు.

గ్యాస్ లీకేజీపై సమగ్ర విచారణ జరపాలి

ముప్పంగి సీఫుడ్స్‌లో గ్యాస్ లీకేజీ ఘటనపై సమగ్ర విచారణ జరపించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గ్యాస్ లీకేజీ కారణంగా ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళలను శ్రీనివాసులు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కె.మోజస్ పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా జి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఘటనకు కారణాన్ని సమగ్ర విచారణ జరిపి జరిపించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా యాజమాన్యం తగిన జాగ్రత్త తీసుకోవాలని కోరారు. చికిత్స కోసం రిమ్స్‌లో చేరిన 16 మంది మహిళలు 20 ఏళ్ల లోపే వారేనని, ఒడిశా, బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ ఇలాంటి రాష్ట్రాలకు చెందిన వారని తెలిపారు. చికిత్స పొందుతున్న వాళ్లు సరిగా మాట్లాడే పరిస్థితిలో లేరన్నారు. కొంతమందికి సెలైన్లు కట్టారని, మరికొందరు శరీరం బాగా వేడిగా ఉందన్నారు. వాళ్లందరికీ మెరుగైన వైద్యం అందించాలని, వేతనంతో కూడిన సెలవులు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఉప్పుగుండూరులో సినిమా షూటింగ్

షూటింగ్‌లోని ఓ సన్నివేశం

ప్రజాశక్తి -నాగులుప్పలపాడు

మండల పరిధిలోని ఉప్పుగుండూరు గ్రామంలో బుధవారం సినీ షూటింగ్ నిర్వహించారు. నిర్మాత, హీరో కార్తీక్ ,హీరోయిన్ కషివేణి కాంబినేషన్‌లో డైరెక్టరు వీరాంజనేయులు ఆధ్వర్యంలో షూటింగ్ చిత్రీకరించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల జీవణ ప్రమాణాలపై తెలిపే సన్నివేశాలను చిత్రీకరించడమే ఈచిత్రం ప్రధాన ఉద్దేశ్యమని హీరో కార్తీక్ తెలిపారు అందులో భాగంగానే గ్రామీణ ప్రాంతంలో ఈ చిత్రాన్ని చిత్రీకరిస్తున్నట్లు తెలిపారు. వర్షం పడుతున్న సమయంలో పాడిరైతులైన భార్య భర్తలు (హీరో ,హీరోయిన్) పశువుల కొష్టం వద్ద సేదతీరుతూ హీరో తెచ్చిన షోడాలతో దాహం తీర్చుకుంటున్న సన్నివేశాన్ని ఈ సందర్భంగా చిత్రీకరించారు. అనంతరం పొగాకు బ్యారెన్, అక్కడి పరిసర ప్రాంతాలను హీరో, హీరోయిన్ ఆసక్తిగా చూస్తున్న సన్నివేశాన్ని చిత్రీకరించారు అనం తరం ఉప్పుకొటార్లతో ఉప్పు తయారీలో కూలీలు రైతులు పడే కష్టాల సన్నివేశాన్ని చిత్రీకరించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య : ఎంఇఒ

ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఎంఇఒవెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-చీమకుర్తి

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని ఎంఇఒ సానికొమ్ము వెంకటేశ్వర్లు తెలిపారు. మండల పరిధిలోని పాటిమీదపాలెం ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులకు బుధవారం వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ శిలార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థ సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. జెవికె కిట్లను వెంటనే పంపిణీ చేయాలన్నారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంఇఒ వెంకటేశ్వర్లును, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ కాంతారావు, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు శివపార్వతి, జయప్రద, సాంబశివరావు, నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులు సంజీవి, విజయలక్ష్మి, కవితను సన్మా నించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపిటిసి కూడల అంజలీ మాలకొండయ్య, యూపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శర్మ, రమేష్, శిరిగిరి శ్రీను, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అండగా ఉంటాం..

(మొదటిపేజీ తరువాయి)

ఘటనపై డాక్టరును విధుల నుంచి తొలగించి సమగ్రంగా విచారణ జరిపిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని చెప్పారు. అప్పుడే చట్టపరంగా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తాను కలెక్టర్, ఎస్పీలను కోరానని అన్నారు. విచారణలో డాక్టర్ తప్పుచేసి ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ల వలన విద్య, ఉద్యోగ, రాజకీయంగా గిరిజనులు, దళితులు ఎదుగుదలకు ఇప్పుడిప్పుడే ప్రభుత్వాలు అవకాశాలు ఇస్తున్నాయని, ఇటువంటి తరుణంలో గిరిజన ఉద్యోగులను మానసికంగా వేధింపులకు గురిచేయడం హేయమైన చర్య అని అన్నారు. దేవికాబాయికి ఎస్టీ కమిషన్, ప్రభుత్వం అండగా ఉన్నాయన్నారు. ముందుగా శంకర్ నాయక్ ఈ కేసు పూర్వపరాలపై మార్కాపురం డీఎస్పీ వీరరాఘవరెడ్డి, సీఐ కె మారుతీకష్ణలతో చర్చించారు. సమావేశంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాములు నాయక్, పుల్లలచెరువు జడ్పీటీసీ సభ్యుడు రమావత్ వాగ్యానాయక్, సర్పంచులు రామావత్ ఆరుణాబాయి, మంత్రూనాయక్, ఆల్‌ఇండియా బంజార సేవాసంఘం నాయకులు బద్దేనాయక్, నాగేశ్వరనాయక్ తదితరులు పాల్గొన్నారు

సెమినార్‌ను జయప్రదం చేయాలి

మాట్లాడుతున్న రామకృష్ణ

ప్రజాశక్తి- కంభంరూరల్

వ్యవసాయ రంగసంక్షోభం – పరిష్కార మార్గాలు అనే అంశంపై ఒంగోలులో గురువారం నిర్వహిస్తున్న సెమినార్‌ను జయప్రదం చేయాలని ఎపి రైతు సంఘం గిద్దలూరు ఏరియా కన్వీనర్ వి.రామ కష్ణ కోరారు. ఎపి రైతు సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రైతుల సమస్యలు, వాటి పరిష్కారం గురించి ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యల గురించి రైతులకు వివరించారు. అనంతరం సెమినార్‌కు సంబంధించిన కరప్రతాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ కన్వీనర్ కరణం వెంకటేశ్వర్లు, కో కన్వీనర్లు పోసాని వెంకటయ్య, తుమ్మెటి పెద్ద నారాయణ, ఎన్‌వి. రంగయ్య, కార్యవర్గ సభ్యులు ఉలవల నారాయణ, వైవి.సుబ్బయ్య, ఆళ్ళ పెద్ద నాగయ్య, మడ్డు గురవయ్య, సయ్యద్ రహంతుల్లా, పిల్లి పెద్ది రాజు, కరణం రామయ్య, దుగ్గేపోగు శంకరయ్య, ఉలవల గలయ్య, సయ్యద్ నాగుర్ వలి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా ఓవర్ హెడ్ ట్యాంకు

నిరుపయోగం మారిన ట్యాంకు

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనంగా మండల పరిధిలోని ముండ్లపాడు రక్షిత మంచినీటి పథకం దర్శనమిస్తున్నది. గ్రామస్తులకు రక్షిత మంచినీరు అందించేందుకు గత టిడిపి ప్రభుత్వ హయాంలో నాబార్డ్ ద్వారా రూ.26 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో ఓవర్ హెడ్ ట్యాంక్, పైపులైన్లు ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీరు అందించే లక్ష్యంతో ఈ పథకం మంజూరు చేశారు. అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా ఈ పథకం నిరుపయోగంగా మారింది. 2018లో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించిన అధికారులు నీటి సమస్య తలెత్తకుండా ట్యాంకి సమీపంలో ఓ సంపును కూడా ఏర్పాటు చేశారు. అయితే పైపులైన్ ఏర్పాటు చేయకుండా వదిలేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రక్షిత మంచినీటి పథకాన్ని వినియోగంలోకి తీసుకొచ్చి తాగునీటి సమస్య తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయంపై ఆర్ డబ్ల్యుఎస్ ఎఇ రమేష్‌ను వివరణ కోరగా పథకం ఎందుకు ఆగిందో తనకు తెలియదని చెప్పడం గమనార్హం.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత : బూచేపల్లి

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న వెంకాయమ్మ

ప్రజాశక్తి-చీమకుర్తి

గడప గడపకూ కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారానికి తొలి ప్రాధ్యానత్య ఇవ్వాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. మండల పరిధిలోని గాడిపర్తి వారిపాలెం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సుధాకరబాబు, మాజీ ఎమ్మెల్యే శివప్రసాద్ రెడ్డితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.6 లక్షలతో ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌ను బూచేపల్లి వెంకాయమ్మ ప్రారంభించారు. అనంతరం సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకాయమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలన్నారు. చూడాలన్నారు. ఈ ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, వైసిపి మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, నాయకులు చిన్నపురెడ్డి వెంకటరెడ్డి, భీమన వెంకటరావు, సూది శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి విజయభాస్కరరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత రక్త పరీక్షలు

చీమకుర్తి : భగత్‌సింగ్ బ్లడ్ డోనర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి స్థానిక గౌతమి డిగ్రీ కాలేజీలో నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్ బ్లడ్ బ్యాంకు వారి సహకారంతో విద్యార్థులకు ఉచిత బ్లడ్ గ్రూప్ రక్తపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ మండల కార్యదర్శి జి.దేవరాజ్, నాయకులు ఎస్‌కె.నాగుల్‌మీరా, వాసు, కళాశాల ప్రిన్సిపల్ డి. రాజశేఖరరెడ్డి, జి.తిమోతి, సురేష్, బ్లడ్ బ్యాంకు సిబ్బంది నాగార్జున,ఫణి పాల్గొన్నారు.

సిసిలతో సమీక్షా సమావేశం

బాపట్ల రూరల్ : జిల్లా పరిధిలోని మండల సమాఖ్య అకౌంటెంట్లు, క్లస్టర్ ఎల్‌సి సీసీ లతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్. బి. అర్జున్ రావు మాట్లాడుతూ ఎమ్మెస్ అకౌంటెంట్లు సిఐఎఫ్, విఆర్‌ఎఫ్, స్త్రీనిధి, ఉన్నతి మంజూరు రికవరీల విషయంలో జవాబుదారీతనంతో పని చేయా లన్నారు. పేదలకు వారి అవసరాలకు తగిన విధంగా ఆర్థిక ఫలాలు అందజేయాలని తెలియ జేశారు. రికరీలు నూరు శాతం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం ఫైనాన్స్ రవికుమార్, డిపిఎం హెచ్‌ఆర్ సుబ్బారావు పాల్గొన్నారు.

PASSPORT LOST

Passport was lost in xerox Center near my house at Kondepi, bearing number is **B 5809707** issued on the name of **PRASINGU CHANDRA** Resident of H.No.3-2, Kondapi, Kondapi Mandal, Prakasam District, If anyone find it, please inform at the following mobile number immediately - **6301452837**

పోలీసుశాఖపై ఆరోపణలు సరికాదు

చీరాల డిఎస్‌పి ప్రసాదరావు

మాట్లాడుతున్న డిఎస్‌పి ప్రసాదరావు

ప్రజాశక్తి- అద్దంకి

శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం పాటుపడే పోలీస్ శాఖను కించపరిచేలా ఆరోపణలు చేయడం సరికాదని చీరాల డిఎస్‌పి ఎస్. ప్రసాదరావు తెలిపారు. అద్దంకి పోలీసు స్టేషన్ ఎదుట రోడ్డుపై తిరుపతి వెంకాయమ్మ పురుగుల మందు తాగిన ఘటన అద్దంకి పట్టణ పోలీస్ స్టేషన్ లో బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి పోలీస్ స్టేషన్ ఎదుట రోడ్డుపై జరిగిన ఘటన గురించి పూర్తి వివరాలను వెల్లడించారు. డిఎస్‌పి వివరాల ప్రకారం... ఇటీవల మండల పరిధిలోని చక్రాయపాలెంలో సర్వేనంబరు 126లో వెంకాయమ్మ ఇంటికి సమీపంలో రైతు భరోసా కేంద్రాన్ని ప్రభుత్వం నిర్మించినట్లు తెలిపారు. రైతు భరోసా కేంద్రం వద్దకు వెళ్లేందుకు సరైన మార్గం లేకపోవడంతో సమీపంలోని ప్రభుత్వ స్థలంలో రోడ్డు నిర్మించేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. ఆ ప్రభుత్వ స్థలంలో తిరుపతి వెంకాయమ్మ, వారి కుటుంబ సభ్యులు పశువుల గడ్డివాము, పశువుల వ్యర్థాలను కుప్ప వేశారు. వాటిని తొలగించాలని రెవెన్యూ అధికారులు నోటీసులు అందజేశారు. వెంకాయమ్మ , వారి కుటుంబ సభ్యులు ఆ నోటీసులను లెక్క చేయలేదు. స్థలంలోని గడ్డివామి, పేడ దిబ్బలను తొలగించలేదు. దీంతో గత నెల 13న మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ , సిబ్బంది ఆర్‌బికెలోకి వెళ్లే మార్గంలో అడ్డుగా ఉన్న పేదదిబ్బలు, గడ్డివాములను తొలగించేందుకు ప్రయత్నించారు. దీంతో వెంకాయమ్మ, ఆమె కుటుంబ సభ్యులు వాటిని తొలగిస్తే పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని రెవెన్యూ సిబ్బందిని బెదిరించారు. వారి విధులకు ఆటంకం కలిగించారు. తహశీల్దారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు క్రైమ్ నంబర్164/2023 యు/ఎస్ 341,353 అర్/డబ్ల్యాయు 34 ఐపిసి సెక్షన్‌తో వెంకాయమ్మ, ఆమె భర్త శ్రీనివాసరావు, కుమార్తె దుర్గా భవాని, రెండో కుమారుడిపై మహిళా ఎస్ఐ ఆర్.ఆదిలక్ష్మి కేసు నమోదు చేశారు. కేసు విచారణలో భాగంగా మంగళవారం 41 సిఆర్‌పిసి నోటీస్‌ను అందించ డానికి ఎస్ఐ వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. అయితే వారు నోటీసు తీసుకోలేదు. న్యాయవాది వచ్చిన తర్వాత నోటీసు తీసుకుంటామని తెలిపారు. అనంతరం న్యాయవాది కోసం పోలీసు స్టేషన్ వద్ద వేచియున్నారు. న్యాయవాది వచ్చిన తర్వాత ఆయన సమక్షంలో వెంకాయమ్మ వారి కుటుంబ సభ్యులు పోలీసులు ఇచ్చిన నోటీస్‌లను స్వీకరించారు. వారు పోలీసు స్టేషన్ వద్ద ఉండగానే రెవెన్యూ అధికారులు అర్‌బికెకి వెళ్లే మార్గంలో అడ్డుగా ఉన్న గడ్డివామి, పెడ దిబ్బను తొలగించారు. ఈ విషయం గురించి తెలుసుకున్న వెంకాయమ్మ పోలీస్ స్టేషన్ నుంచి రోడ్డుపైకి వచ్చి పురుగుల మందు తాగింది. ఈ విషయాన్ని గమనించిన పోలీసు సిబ్బంది వెంటనే వెంకాయమ్మను చికిత్స నిమిత్తం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యసేవలకు కోసం వైద్యుల సూచనల మేరకు వెంకాయమ్మను ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ప్రభుత్వ కార్యాలయానికి మార్గం లేకుండా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి,ప్రభుత్వ అధికారుల సూచనలు పాటించకుండా, వారి విధులకు ఆటంకం కలిగించినే తిరుపతి వెంకాయమ్మ,ఆమె భర్త శ్రీనివాసరావు, కుమార్తెపై పోలీసులు కేసునమోదు చేసినట్లు డిఎస్‌పి తెలిపారు. అయితే కొందరు వాస్తవాన్ని వక్రీకరిస్తూ పోలీస్ శాఖపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నట్లు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం పాటుపడే పోలీస్ శాఖను కించపరిచేలా ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఈ సమావేశంలో సిఐ ఉమేష్ పాల్గొన్నారు.

బోల్తాకొట్టిన స్కూల్ బస్సు

అదుపుతప్పి స్కూల్ బోల్తా

నలుగురు విద్యార్థులకు గాయాలు

ప్రజాశక్తి- సంతమాగులూరు

స్కూల్ బస్సు అదుపు తప్పి బోల్తాకొట్టిన ఘటనలో నలుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి. ఈ ఘటన సంతమాగులూరు మండల సమీపంలోని పల్నాడు జిల్లా, పగిడి మర్రి గ్రామ సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... నరసరావుపేట సమీపంలోని రావిపాడు గ్రామంలో ఉన్న ఆక్స్ ఫర్డ్ పాఠశాలకు చెందిన స్కూల్‌కు చెందిన బస్సులో రావిపాడు నుంచి కోటప్పకొండ మీదుగా సంత మాగులూరు మండల పరిధిలోని పత్తేపురం, బండి వారి పాలెం, కొప్పరం గ్రామాలకు చెందిన విద్యార్థులను తీసుకెళ్తున్నారు. అదే సమయంలో ఘటనా స్థలం వద్ద స్కూల్ బస్సు అదుపు తప్పి బోల్తాకొట్టింది. ఈ విషయాన్ని గమనించి గ్రామస్తులు బస్సు అద్దాలు పగలగొట్టి పిల్లలను బయటకు తీశారు. నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి, ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో సుమారు వందమంది విద్యార్థులు ఉన్నట్లు సమాచారం.

గంజాయి విక్రేతలు అరెస్టు

ప్రజాశక్తి- అద్దంకి

అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 1,200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చీరాల డిఎస్‌పి ప్రసాదరావు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిఎస్‌పి వివరాలు వెల్లడించారు. డిఎస్‌పి కథనం ప్రకారం... పుల్లయ్య, సుబ్బారావు, ప్రసన్న అనే వారు గంజాయి వ్యాపారం చేస్తున్నారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి ముగ్గురిని అదుపులోకి తీసు కున్నారు. వారి వద్ద గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసునమోదు చేసి కోర్టులో హాజరు పరచనున్నటు డిఎస్‌పి తెలిపారు.

బాధితులను పరామర్శిస్తున్న కరణం వెంకటేష్ బాబు

వెంకటరావుకు కరణం నివాళి

ప్రజాశక్తి- చీరాల

పముఖ వస్త్ర వ్యాపారి కెఎస్ఆర్ హ్యాండ్లూమ్స్ అధినేత కౌతవరపు శ్రీనివాసరావు తండ్రి కవితవరపు వెంకటరావు బుధవారం మృతి చెందాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న చీరాల నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబు వెంకటావు పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. తాము అన్ని విధాలుగా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.నివాళులర్పించిన వారిలో బండారు బాల నాగేశ్వరరావు, దామర్ల శివయ్య, రవి, అర్బన్ ఫైనల్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, బుర్ల సాంబశివరావు, బండికళ్ళ నరేష్, తాటివాస దేవరాజు తదితరులు ఉన్నారు.

శ్రీకాంత్‌కు సన్మానం

ప్రజాశక్తి- రాచర్ల

మండల పరిధిలోని చినగానిపల్లె గ్రామానికి చెందిన మాగులూరి శ్రీకాంత్‌కు మనం పౌండేషన్ సంస్థ 2023 ఇంటర్నేషనల్ గౌతమ బుద్ద సర్వీస్ అవార్డుకు ఎంపిక చేసింది. రాచర్ల ఎంఇఒ గిరిధర్ శర్మ చేతుల మీదుగా మాగులూరి శ్రీకాంత్ కు బుధవారం అవార్డును అందజేసిసన్మానించారు. అదేవిధంగా ఎపి మోడల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో అత్యధిక మార్కులు సాధించిన రక్షిత ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎపి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుధాకర్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

విద్యార్థులకు పుస్తకాలు అందజేత

చీరాల : విద్యార్థులకు కష్టంతో కాకుండా కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని ప్రేమ హాస్పటల్ ఎమ్‌డి ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ ఐ.బాబూరావు తెలిపారు. మండల పరిధిలోని విజయలక్ష్మి పురం ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్న విద్యార్థులకు డాక్టర్ బాబూరావు, శంకర్ రెడ్డి చేతుల మీదుగా పుస్తకాలు పంపిణీ చేశారు. సందర్భంగా డాక్టర్ బాబూరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంగారావు, స్కూల్ కమిటీ సభ్యులు

పుస్తకాలు అందజేస్తున్న డాక్టర్ బాబూరావు

తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం : సిడిపిఒ

ప్రజాశక్తి-బాపట్ల

విజేతలకు బహుమతులు అందజేస్తున్న సిడిపిఒ

మారుతున్న ఆహారపు అలవాట్లతో అనారోగ్యాల బారిన పడకుండా ్యల ఆహార పదార్థాల ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని సిడిపిఒ బి.శైలజ తెలిపారు. స్థానిక రోటరీక్లబ్ కమ్యూనిటీ హాలులో అంతర్జాతీయ చిరుధాన్యాల వేడుకలు, వంటల పోటీలు బుధవారం నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ బాపట్ల ప్రాంతంలో మహిళలకు చిరు ధాన్యాల వంటల వంటల పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కల్పిం చేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వహకులను అభినం దించారు. ఆచార్య ఎన్‌జి రంగా విశ్వవిద్యాలయం మిల్లెట్స్ విభాగం విశ్రాంత ప్రిన్సిపల్ సైంటిస్ట్ అసోసియేట్ డీన్ రొటేరియన్ డాక్టర్ జాగర్లమూడి లక్ష్మీ మాట్లాడుతూ మహిళలు సాంప్రదాయ రుచులను చిరుధాన్యాలతో తయారు చేయడం అభినందనీయమని తెలిపారు. చిరు ధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలు శరీరానికి కావాల్సిన ప్రోటీన్స్, విటమిన్స్, మినరల్స్‌ను అందించి పరిపూర్ణ ఆరోగ్యానికి దోహదం చేస్తాయన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఆహార విజ్ఞాన కళాశాల ఆచార్యులు కె.సౌజన్య, బ్లెస్సి సాగర్ శీలం, విమల బీర వ్యవహరించారు. విజేతలకు విజయ్ టీవీ హోం అధినేత బొమ్మిశెట్టి శివ మాణిక్యరావు, పద్మజ దంపతులు బహుమతులు సమకూర్చారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షుడు రావూరి వీరరాఘవయ్య, కార్యదర్శి కోళ్లపూడి ఉపేంద్ర గుప్తా, సహాయ గవర్నర్ సుధీర్ కుమార్, సభ్యులు బూర్లే రామ సుబ్బారావు, ఏలూరి హరిబాబు, కొల్లా శ్రీనివాసరావు, బొమ్మిశెట్టిరాంబాబు, కొత్త ప్రసాదు, పిన్ని బోయిన శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ప్రమాణం

నూతన కార్యవర్గంతో రోటరీ నాయకులు

మార్టూరు రూరల్ : రోటరీ సేవలను విస్తృతం చేసేందుఉ ప్రతి సభ్యుడు కషి చేయాలని 3150 రోటరీ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కొంపల్లి ప్రభా కర్ తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు నూతన కార్యవర్గం బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా పోలియో నిర్మూలనలో విశేష కషి చేసి 200 పైగా దేశాల్లో 36 వేల శాఖలతో ప్రస్తుం అనేక రంగాల్లో రోటరీ సేవలు అందిస్తుందన్నట్లు తెలిపారు. అనంతరం రోటరీ అసిస్టెంట్ గవర్నర్‌గా ఇంటూరి ఆంజనేయులు, అధ్యక్ష, కార్యదర్శులుగా తాళ్లూరి సాంబ శివరావు, మద్దుమాల కోటేశ్వరరావు, కోశాధికారిగా చెరుకూరి నాగేశ్వరరావు, సభ్యులు ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్ష కార్యదర్శులు కొర్రపాటి ఖాజారావు, కుర్రా వెంకటరామయ్య మాట్లాడుతూ గత సంవత్సరంలో రోటరీ ద్వారా అందించిన కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం ఇటీవల యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించిన సివిల్స్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 311 వ ర్యాంకు సాధించి ఉమ్మడి ప్రకాశం జిల్లాలో టాపర్ గా నిలిచిన వీరగంధం లక్ష్మి సుజితను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోటరీ రీజినల్ కార్యదర్శి భాను ప్రసాద్, గవర్నర్ ఆపాయింట్మెంట్స్ జిల్లా కార్యదర్శి కొల్లా సింగరావు, ఎఫర్ట్ సంస్థ చైర్మన్, అవుట్ స్టాండింగ్ రోటేరియన్ అవార్డు గ్రహీత జాష్టి వెంకట మోహనరావు, మాజీ అధ్యక్షుడు రావి అంకమ్మ చౌదరి, బసవ రాములు,షేక్ ఖాజా హుస్సేన్ రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

ప్రజాశక్తి- పెద్దారవీడు

సమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ నాసర్‌రెడ్డి తెలిపారు. పెద్దారవీడులో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచి దుగ్గెం చెన్నమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసులు, కార్యదర్శులు బి.ప్రవీణ్‌కుమార్. వి.సుగంధర్. ఎంపిటిసి గొట్టం రాజనారాయణమ్మ. సచివాలయ కన్వీనర్లు. వెన్నా కాశిరెడ్డి, పొందుగుల సుబ్బారెడ్డి, సేవాదళ్ జిల్లా కార్యదర్శి కాసు వెంకటరెడ్డి, గొట్టం వేణుగోపాల్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **పంగులూరు :** ఆరు నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే తమకు జీతాలు ఇప్పించాలని వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, శాప్ నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్యను పంగులూరు గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు కోరారు. పంగులూరు -1 సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు కృష్ణ చైతన్యను కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. జీతాలు సక్రమంగా ఇవ్వకపోవడంతో కొందమంది కార్మికులు పని మానుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ పంచాయతీలకు నిధులు రావడం ఆలస్యం అయినట్లు తెలిపారు. ప్రస్తుతం 15వ ఆర్థిక సంఘం నిధులు వచ్చాయని కార్మికులకు జీతాలు ఇస్తారని చెప్పారు. గ్రామ సర్పంచి గుడిపూడి నాగేంద్రమ్మ భర్త వైసిపి నాయకుడు గుడిపూడి రామారావు మాట్లాడుతూ పంచాయతీకి నిధులు మంజూరు కాగానే జీతాలు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి

సంతమాగులూరులో సర్టిఫికెట్లు అందజేస్తున్న కృష్ణ చైతన్య

గుడిపూడి నాగేంద్రమ్మ, తహశీల్దారు పద్మావతి, జడ్పిటిసి రాయని ప్రమీల, పంచాయతీ కార్యదర్శి సునీత, ఇఒఆర్‌డి రాంబాబు, విద్యుత్ ఎఇ ఆంజనేయులు, పంగులూరు సొసైటీ అధ్యక్షుడు రావూరి రంగారావు, వైసిపి నాయకుడు చిలుకూరి సాంబశివరావు పాల్గొన్నారు **వెలిగండ్ల :** మండల పరిధిలోని పి. రాళ్లపల్లి , ఇమ్మడిచెరువు గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందని కుటుంబాల వారి కోసమే జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు పొల్ల సుబ్రహ్మణ్యం, నాగూర్ యాదవ్, జార్జి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ తాతపూడి దేవా సహాయం, సర్పంచి గాలి తిరుపతిరెడ్డి, ఎలిశా నారాయణ, ఎంపిడిఒ సుకుమార్ పాల్గొన్నారు. **సంతమాగులూరు :** అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్, వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య తెలిపారు. మండల పరిధిలోని కొమ్మాలపాడు, సంతమాగులూరు గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి పింఛన్లపై సమీక్ష జరుగుతుందన్నారు. అర్హులైన వారు తమ దరఖాస్తులను సచివాలయ అధికారులకు అందజేయాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మోతాదు ఖాదర్ మస్తాన్, మండల ప్రత్యేక అధికారి రాజేష్, జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు, ఎంపిడిఒ లక్ష్మీదేవి, ఇఒపిఆర్‌డి బ్రహ్మనాయుడు, ఎంపిటిసిలు కొస్తాల ఫరీద్‌బీ, ఒరుగంటి కోటిరెడ్డి, డిటీ వెంకట రాఘవరావు, వైసిపి మండల కన్వీనర్ చింతా రామారావు, హౌస్, వివిధ శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **చీరాల :** జగనన్న సురక్షను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని 9 వార్డు కౌన్సిలర్ లలిత రాజశేఖర్ తెలిపారు. 9 వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ డిఇ ఐసయ్య మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ప్రతి గడపకూ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని సూచిం చారు. అనంతరం ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ శ్యామల.8వ వార్డు ఇన్‌ఛార్జి మొహీముద్, సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు. **పర్చూరు :** మండల పరిధిలోని వీరన్న పాలెం,. నాగుల పాలెం గ్రామ సచివాలయాల వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిం చారు. నాగులపాలెం సచివాయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస రావు, ఎంపిడిఒ వి.ప్రద్యుమ్న, డిప్యూటీ తహశీల్దారు నాగలక్ష్మి, గ్రామ సర్పంచి డి.సుధారాణి, ఎం.సరోజిని తదితరులు పాల్గొన్నారు. వీరన్నపాలెం లో నిర్వహించిన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి విజయమ్మ, గ్రామ సర్పంచి నందిగల విజయ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-రేపల్లె

విజయవాడలోని తుమ్మలపల్లి క్షత్రీయ కళాక్షేత్రంలో ఈనెల 11న నిర్వహిస్తున్న నాయీ బ్రాహ్మణ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని రాష్ట్ర కమిటీ సభ్యులు యడ్లపల్లి కిషోర్ బాబు కోరారు. మహాసభకు సబంధించిన వాల్ పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ వివిధ రంగాలలో వత్తి రీత్యా పనిచేస్తున్న వారికి అనేక ఆటంకాలు ఎదురవుతున్నట్లు తెలిపారు. వాటిని దాటుకుంటూ ముందుకు సాగుతున్న ప్రతి ఒక్కరూ తమ సమస్యల పరిష్కార వేదికగా మహాసభలో పాల్గొని సమస్యలు పరిష్కారానికి కార్యరూపం దాల్చడానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అద్దేపల్లి సాంబశివరావు, మోపిదేవి శివనాగేశ్వరావు, కొల్లూరు అప్పారావు, కొండేటి బాజీ, మోపిదేవి వెంకటరామయ్య, కోడాలి వెంకటరావు, ద్రాక్ష వరపు నాని పాల్గొన్నారు.

9న ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - పంగులూరు

ఇంకొల్లు మండలం గంగవరం గ్రామంలో ఆరోగ్య సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో ఈనెల 9న ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వేదిక కన్వీనర్ కె. బాలచందర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గంగవరంలోని మంచాల వెంకటరామయ్య, రంగమ్మ కల్యాణ మండపంలో ఈ వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిబిరంలో షుగరు, బిపి వ్యాధిగ్రస్తులను పరీక్షించి రెండు నెలలకు సరిపడా మందులు రూ. 200 అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

'నాడు-నేడు' పనులు పరిశీలన

ప్రజాశక్తి- చెరుకుపల్లి

నాడు-నేడు పనులను వేగవంతం చేయాలని సమగ్ర శిక్ష అభియాన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగజ్యోతి తెలిపారు. మండల పరిధిలోని గుళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేపట్టిన నాడు-నేడు అభివద్ధి పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇ రాజేష్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మంచాల విజయ్ కిషోర్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేస్తున్న ఎల్ఐసి యూనియన్ నాయకులు

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి- అద్దంకి

ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ వార్షోత్సవాలలో భాగంగా అద్దంకి బ్రాంచి యూనియన్ ఆర్థిక సహకారంతో శింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం వద్ద శ్రీ రామా వద్దుల ఆశ్రమంలోని వద్దులకు అవసరమైన నెలకు సరిపడా నిత్యావసర సరుకులను బుధవారం అందజేశారు. ఆశ్రమ నిర్వాహకుడు రావూరి రంగయ్యకు వీటిని అందజేశారు. అనంతరం శింగరకొండ రోడ్డులోని చైతన్య బధిరుల ఆశ్రమ పాఠశాలకు రూ. 15 వేల విలువైన వంట సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు పూనూరి ఆరోగ్యం ఐసిఇయు జిల్లా అధ్యక్షుడు పారా శ్రీనివాసరావు, అద్దంకి యూనిట్ అధ్యక్షుడు వినీత్, కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి తవ్వా రవి,ప్రసాదరావు, సత్యనారాయణ, నాగేశ్వర రావు పాల్గొన్నారు.

భవన నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్

వేటపాలెం: వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీ పరిధిలో ఎఎంసి వద్ద వద్ద నిర్మించిన ఆక్వా ల్యాబ్‌ను జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి బుధవారం పరిశీలించారు. అనంతరం వివేకానందకాలనీలో నిర్వహిస్తున్న వాటర్ పైపులైన్ నిర్మాణాన్ని పరిశీలించారు. .ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరాం మాట్లాడుతూ ప్రజల దాహార్తి తీర్చేందుకు వేగవంతంగా తాగునీటి పైపులైన్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం దేశాయిపేట-4 సచివాలయాన్ని భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్‌బాబు, ఎక్టరి శ్రీనివాసరావు, నాయకులు లేళ్ళ శ్రీధర్,అందే కృష్ణ పాల్గొన్నారు.

పాల డెయిరీలు నిర్వీర్యం : వేగేశన

బాపట్ల : రాష్ట్రంలోని పాల డెయిరీలను నిర్వీర్యం చేస్తూ వాటి ఆస్తులను అమూల్ డైరీకి కట్టబెడుతూ వైసీపీ ప్రభుత్వం నియంతలా వ్యవహరిస్తుందని టిడిపి బాపట్ల బాధ్యులు వేగేశన నరేంద్ర వర్మ విమర్శించారు. జాగర్లమూడి వద్ద ఉన్న సంఘం డెయిరీ వద్ద ప్రభుత్వానికి సెల్ఫీ ఛాలెంజ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ రాష్ట్రం లోపాడి రైతుల ప్రయోజనాలను అమూల్‌కి తాకట్టు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. రైతులకు బోనస్ ఇస్తామన్న హామీకి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నీళ్లొదిలి రైతులకు తీరని ద్రోహం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

ప్రయోగశాలలతో రైతులకు మేలు

బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి-చీరాల

భవన నిర్మాణాలను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

వ్యవసాయ ప్రయోగశాలలు రైతులకు దిక్సూచిలా ఉపయోగపడతామయని బాపట్ల జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. మండల పరిధిలోని దేవాంగపురి గ్రామంలో రూ. 96 లక్షలతో నిర్మిస్తున్న వైఎస్ఆర్‌అగ్రి టెస్టింగ్ ల్యాబ్, వైఎస్ఆర్ పశు వైద్య నిర్ధారణ ప్రయోగశాల భవన సము దాయాన్ని జిల్లా కలెక్టర్, రంజిత్ బాషా,ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి అవసరమైన ప్రభుత్వ సేవలు రైతులకు అందించడమే లక్ష్యంగా చేపట్టిన వ్యవసాయ ప్రయోగశాలను త్వరగా నిర్మించాలన్నారు. అవసరమైన పరికరాలు, యంత్రాలను సిద్ధం చేయాలని సూచించారు. వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్న విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు. చీరాల నియోజకవర్గ స్థాయి ప్రయోగశాలను త్వరగా ప్రారంభించడానికి అధికారులు ఏర్పాట్లు చేయాలని పలు సూచనలు చేశారు. ప్రయోగశాలలో ఏర్పాటు చేయనున్న యంత్రాలు, పరికరాల గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. రైతులకు అన్ని అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి, ఆర్ బి కె చైర్మన్ కావూరి రమణా రెడ్డి, ఎఓ సుమతి, వివిధ శాఖల అధికారులు తెలిపారు.

బోగస్ ఓట్లను అరికట్టాలి : గొట్టిపాటి

ప్రజాశక్తి అద్దంకి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

సంతమాగులూరు మండల పరిధిలోని పరిటాలవారిపాలెం, కుందుర్రు ,మామిళ్ళపల్లి మరియు మక్కెనవారిపాలెం గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త ఓట్లు నమోదు, తొలగింపులపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, 300 ఓట్లకు కుటుంబ సారధి, ప్రతి 60 ఓట్లకు ఓటరు పేజీ నేస్తం సభ్యులను ఎంపిక చేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. వైసిపి పాలనలో విద్యుత్, నిత్యావసర వస్తువుల ధరలు పరిగినట్లు తెలిపారు. సంక్షేమం ఎక్కడా కానరాలేదని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టారని విమర్శించారు. టీడీపీ ప్రకటించిన మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ హామీలు అమల్లోకి వస్తే ఐదేళ్లలో సరాసరిన ప్రతి కుటుంబానికి రూ.6 లక్షల వరకూ అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు. 18 నుంచి 59 ఏళ్ల వయసు మహిళలు కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మందికీ నెలకు రూ.1,500 వంతున. ఇంట్లో చదువుకునే పిల్లలు ఎంత మంది ఉంటే అంత మందికీ ఒక్కొక్కరికి రూ.15 వేలు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. మహిళలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలు టిడిపి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ పరిశీలకుడు షేక్ షమీమ్ ఖాన్, ఆయా గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్జీ ఇస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

విద్యార్థుల కోసం సరిపడా బస్సులను ఏర్పాటు చేయాలి..

ఎస్‌ఎఫ్‌ఐ మార్కాపురం పట్టణ కమిటీ వినతి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

రాజంపల్లి కేంద్రీయ విద్యాలయం, మిట్టమీదపల్లె మోడల్ స్కూల్ విద్యార్థుల కోసం మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్ నుండి సరిపడా బస్సులను ఏర్పాటు చేయాలని కోరుతూ ఎస్‌ఎఫ్‌ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో మేనేజర్ నరసింహులు వినతిపత్రం అందజేశారు. స్పందించిన డిపో మేనేజర్ ఏఎన్ నరసింహులు మాట్లాడుతూ అదనంగా బస్సులు కేటాయిస్తామని, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. బాలికలకు 10వ తరగతిలోపు, బాలురకు 12 సంవత్సరాల లోపు వారికి ఉచిత బస్సు పాసులు ఇస్తామని, విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు లోకేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సేవలందించడమే సురక్ష లక్ష్యం

జిఎస్‌డబ్ల్యూఎస్ నోడల్ ఆఫీసర్ ఉషారాణి

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం మండలం మోటుమాల గ్రామపంచాయతీ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా గ్రామ సర్పంచ్ కోడూరు గోపి వహించారు. ఈ సందర్భంగా మోడల్ స్పెషల్ ఆఫీసర్ ఉషారాణి మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ఎన్నికైన లబ్ధిదారులకు 11 రకాల సర్వీసులను ఉచితంగా అందజేయడం జరిగిందిని, ఈ కార్యక్రమంలో లబ్ధి పొందిన లబ్ధిదారులందరూ ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలియజేశారని తెలిపారు ఇలాంటి కార్యక్రమాల ద్వారా సేవలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఆమె తెలియజేశారు ఈ 11 రకాల సమస్యలు ఉన్నవారు తమ సచివాలయం పరిధిలో గ్రామ వాలంటీర్ల ద్వారా తెలియజేయాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత, డిప్యూటీ తహసిల్దార్ అర్జున్ రెడ్డి ,సర్పంచ్ కోడూరు గోపి ,జూనియర్ సహాయకులు ఆదిత్య పవన్, పంచాయతీ కార్యదర్శి కోడూరు వెంకటేశ్వర రెడ్డి, సచివాలయ కన్వీనర్ వెంకటరెడ్డి, గ్రామ వాలంటీర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ల్యాప్‌టాప్, ఆభరణాల బ్యాగ్ అందజేస్తున్న దృశ్యం

ఆటోడ్రైవర్ నిజాయతీ

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

తన వాహనంలో మరిచిపోయిన ఒక ల్యాప్‌టాప్, ఐదు సవర్ల బంగారు అభరణల బ్యాగును పట్టణ ఎస్ఐ శశికుమార్ సమక్షంలో బాధితుడికి అప్పగించి నిజాయితీ చాటుకున్నాడు ఓ ఆటోడ్రైవర్.. మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్ వద్ద రేవెళ్ళ కోటేశ్వరరావు ఆటో ఎక్కారు. తన గమ్యస్థలం రాగానే హడావుడిగా ఆటో దిగి వెళ్ళిపోయాడు. ఆటోలో బ్యాగ్ ఉండటంను గమనించిన ఆటో డ్రైవర్ ఆ బ్యాగును తీసుకొని మార్కాపురం పోలీస్‌సేష్టన్‌కు చేరుకొని జరిగిన ఘటన గురించి పోలీసులకు వివరించారు. వెంటనే స్పందించిన పట్టణ ఎస్ఐ శశికుమార్ సిసి కెమెరాల ఆధారంగా బాధితుడిని గుర్తించి పోలీస్‌స్టేషన్‌కు పిలిపించారు. స్టేషన్‌కు చేరుకున్న బాధితుడు బ్యాగులో ఉన్న వస్తువుల వివరాలను పోలీసులకు తెలపడంతో పట్టణ ఎస్ఐ ఎ.శశికుమార్ ఆటో డ్రైవర్ గుంజే శ్రీను చేతుల మీదగా బాధితుడికి ల్యాప్‌టాప్, బంగారు అభరణాలు అందజేశారు. ఆటో డ్రైవర్ నిజాయితీని పలువురు ప్రశంసించారు.

సమస్యలు చెప్పండి..పరిష్కరిస్తాం..

గడపగడపకూ..లో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని... వాటి పరిష్కారం కోసం చేపట్టిన కార్యక్రమం గడప గడపకు మన ప్రభుత్వం అని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి చెప్పారు. బుధవారం సాయంత్రం మున్సిపాలిటీలోని 1వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ మారంరెడ్డి పుష్పలత కిట్టు అధ్యక్షతన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి ఆ వార్డు వైసిపి శేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటా కలియ తిరిగారు. ప్రభుత్వం ద్వారా అందాల్సిన పథకాలు అందకుండా పోయిన వారు ఖచ్చితంగా అర్హులైతే 'జగనన్న సురక్ష' ద్వారా న్యాయం చేస్తామని చెప్పారు. అర్హత కలిని ఏ ఒక్కరూ సంక్షేమానికి దూరంగా ఉండకూడదనేది సిఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. గతంలో ఎన్నడూ ఇన్ని రకాల పథకాలు, ఈ విధమైన నగదును బ్యాంకుల్లో జమ చేసే పరిస్థితి లేదనేది ప్రజలు తెలుసుకోవాలన్నారు. అందరి బాగోగులు కోరుకుంటున్న సిఎం జగన్‌కు అండగా నిలవాలని కోరారు. వార్డుల్లోనూ సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలన్నారు. వాటిని ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

వైసిపిలో చేరిక..

గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి మున్సిపాలిటీలోని 1వ వార్డుకు విచ్చేసిన ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి సమక్షంలో ఆ వార్డు మాజీ కౌన్సిలర్ గొలమారి వెంకటనారాయణరెడ్డి టిడిపిని వీడి... వైసిపిలో చేరారు. గొలమారి వెంకటనారాయణరెడ్డితో పాటు ఆయన అనుచరులకు ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 2024 ఎన్నికల్లో సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి అయ్యేందుకు అందరం కృషి చేయాలని కోరారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు మారంరెడ్డి పుష్పలత, డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, బుశ్శెట్టి నాగేశ్వరరావు, వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్‌లు గుంటక సుబ్బారెడ్డి, గుంటక క్రిష్ణవేణి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, 33వ వార్డు వైసిపి ఇన్‌చార్జి ముత్తారెడ్డి వెంకటరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గడపగడపకూ..లో పాల్గొన్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం

ఎమ్మెల్యే అన్నా రాంబాబు

ప్రజాశక్తి-గిద్దలూరు

అత్యవసర వైద్య సేవలను మరింత బలోపేతం చేయడంలో భాగంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అధునాతన 108 సర్వీసు వాహనాలను ఎమ్మెల్యే అన్నా రాంబాబు బుధవారం ప్రారంభించారు. పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు నూతనముగా మంజూరు అయిన మూడు 108 అంబులెన్సు సర్వీస్ లను ఎమ్మెల్యే అన్నా ఆసుపత్రి ఆవరణలో ప్రారంభించి.. మాట్లాడారు. పేద ప్రజల ఆరోగ్యాన్ని దష్టిలో ఉంచుకొని ముఖ్య మంత్రి జగనన్న మండలానికి ఒక అంబులెన్సు, 104 వాహనాల ద్వారా ప్రజల ఇంటి వద్దకే వెళ్లి వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. అదేవిదంగా ఫ్యామిలీ డాక్టర్స్ కాన్సెప్ట్ విధానంతో పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, కౌన్సిలర్లు మానం బాలిరెడ్డి, గడ్డం భాస్కర్‌రెడ్డి, కో -ఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్ వలి, వైసీపీ నాయకులు గర్రె సుబ్బారావు, పలువురు డాక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

సురక్ష ద్వారా ప్రజలకు మరిన్ని సేవలు

ఎంపిపి కిరణ్‌గౌడ్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు అవసరమైన సేవలన్నింటినీ అందించాలని ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ తెలిపారు. బుధవారం మండలంలోని బోయలపల్లి, గురిజేపల్లి గ్రామాల్లో జరిగిన సురక్ష కార్యమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సచివాలయం పరిధిలోని ప్రజా సమస్యలు పరిష్కారం చూపేందుకే జగనన్న సురక్ష పథకమని అన్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా 11 రకాల సేవలను అందించడం జరుగుతుందని అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని వారి కోసమే ఈ పథకం లక్ష్యమన్నారు. మాట్లాడి, జగనన్న సురక్ష పథకం ద్వారా సేవలను ప్రతి ఒక్కరికీ అందించాలని, ప్రతి ఇంటికీ వెళ్లి వారి అవసరాలను తెలుసుకోవాలన్నారు. ఏ ఇంటిని కూడా విడిచి పెట్టకుండా, ప్రతి ఇల్లు, ప్రతి కుటుంబం సర్వే చేయాలన్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా మంజూరు చేసిన ధ్రువపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యమంలో తహశిల్దార్ కె రవీంద్రారెడ్డి, డిప్యూటీ తహశిల్దార్ ఉప్పలపాటి విజయ భాస్కర్, జడ్పీటీసీ చేదూరి విజయ భాస్కర్, వైసీపీ మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి,ఈఓఆర్‌డి రాజశేఖరరెడ్డి, నాయకులు నర్రెడ్డి వెంకటరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సురక్ష పథకాన్ని ఉపయోగించుకోవాలి

వైస్ ఎంపిపి దుర్గారెడ్డి

ప్రజాశక్తి-దరిశి

జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దరిశి వైస్‌ఎంపిపి సోము దుర్గారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పొతకమూరు గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం ఆయా గ్రామాల సర్పంచులు బొట్లా వెంకయ్య, ముచ్చుమారి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. అదేవిధంగా దరిశి సచివాలయం 2 మరియు పోతవరం గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా అత్యధికంగా పోతవరంలో 635 దరఖాస్తులు వచ్చినట్లు ఇఒఆర్‌డి గుత్తా శోభన్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా సర్పంచులు, ఎంపిటిసిలు ప్రసంగించారు. ఎక్కువగా ఆదాయంకు, ఆధారుకార్డు, కులాలకు దరఖాస్తులు వచ్చాయి. జగనన్న సురక్ష కార్యక్రమంలో 12 రకాల ధృవీకరపత్రాలు అందించారన్నారు. ఈ కార్యక్రమాలలో తహశీల్దారు వెంకటేశ్వర్లు, డిటి రవిశంకర్, దరిశి మున్సిపల్ కమీషనరు వై మహేష్, ఎన్నికల డిటి దేవప్రసాద్, పోతవరం సర్పంచ్ దివ్య, సచివాలయ ఉద్యోగులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

కెజిబివిలో డిఇఒ పరిశీలన

ప్రజాశక్తి-పిసిపల్లి

స్థానికి కెజిబివిని ప్రకాశం జిల్లా డిఇఓ పి.రమేష్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన నాడు-నేడు పనులను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలను అనుసరించాలన్నారు. జగనన్న విద్యాకిట్ల్ సామాగ్రిని తనిఖీ చేశారు. పాఠశాలలోని చేరిన విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కెజిబివిలో ఉన్న విద్యాప్రమాణాలను గుర్తించి ప్రిన్సిపల్‌ను అభినందించారు. ఆయన వెంట స్థానిక ప్రిన్సిపల్ డి.సుజాత ఉన్నారు.

దూడల కోసం మందులు పంపిణీ

ప్రజాశక్తి-జరుగుమల్లి

మండలంలోని వర్ధినేనివారిపాలెం గ్రామంలో పశు దూడల ప్రదర్శన బుధవారం జరిగింది. ముఖ్యఅతిథిగా జిల్లా పశు గణాబివృద్ధి సంఘం కార్యనిర్వహణాదికారి కాలేషా మాట్లాడారు. గ్రామంలోని 25 దూడలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పడ్డదూడల ఉత్పత్తి పథకం క్రింద సూడివి అయిన 15 గేదెలకు కాల్సియం మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కామేపల్లి పశువైద్యాధికారి డాక్టర్ బ్రహ్మయ్య, డాక్టర్ కృపారావు, జెవిఓ వెంకటేశ్వర్లు, గోపాలమిత్రలు శ్రీనివాసులు, పశుపోషకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక భవనానికి స్థలం కేటాయించాలని కోరుతూ మార్కాపురం ఉప కలెక్టర్ కార్యాలయం ఎదుట దళితసంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు బుధవారం మూడో రోజుకు చేరాయి. ఈ దీక్ష శిబిరాన్ని ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రజాక్ ముఖ్యఅతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దళిత సంఘ నాయకులు సంద్రపాటికాలేబు మాట్లాడారు. అనంతరంఉప కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి బాలాజీకి అర్జీ అందజేశారు. కార్యక్రమంలో ఎంపీజే జిల్లా అధ్యక్షుడు షేక్ ఖాసిం,పట్టణ అధ్యక్షులు షేక్ అమీర్,మహబూబ్ ఖాన్,షేక్ రసూల్ పాల్గొన్నారు.

'సురక్ష' పథకం ప్రజలకు వరం

ప్రజాశక్తి-దరిశి

జగనన్న సురక్ష పథకం ప్రజలకు ఒక వరమని దానిని సద్వినియోగం చేసుకోవాలని తాళ్ళూరు మండలం విఠలాపురం సర్పంచ్ మారం ఇంద్రసేనారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని విఠలాపురం, మన్నేపల్లి పంచాయితీలోని దారంవారిపాలెంలో ఆయా సర్పంచులు మారం ఇంద్రసేనారెడ్డి, మారం వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన ఆయా గ్రామాల సచివాలయాల వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచులు, అధికారులు ప్రసంగించారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో 12 రకాల ధృవీకరపత్రాలు అందించారన్నారు. ఈ కార్యక్రమాలలో డిటి ఇమ్మానియేలు, ఎఒలు శ్రీనివాసరావు, ప్రసాదరావు, విఆర్ఒ సుజాత, పంచాయితీ కార్యదర్శి పవన్‌కుమార్, నాయకులు నాగార్జునరెడ్డి, వలసారెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

భూసేకరణ వేగవంతం చేయాలి

అధికారులకు జేసీ శ్రీనివాసులు ఆదేశం

ప్రజాశక్తి-దరిశి

ఎన్‌హెచ్ 544 గ్రీన్ హైవే ఎక్స్‌ప్రెస్‌కు భూసేకరణ వేగవంతం చేయాలని ప్రకాశం జిల్లా జాయింటు కలెక్టరు కె. శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. ఇటీవల కడప, బెంగుళూరు హైవేకు తాళ్ళూరు మండలంలో తాళ్ళూరు, సోమవరప్పాడు గ్రామాలలో జరుగుతున్న భూసేకరణ పనులను ఆయన పరిశీలించారు. తాళ్ళూర మండలంలో త్వరగా భూసేకరణ జరపాలని లబ్ధిదారులకు నష్టపరిహారం అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని తహశీల్దారు కెవి ప్రసాద్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్‌డిఒ విశ్వేశ్వరరావు, సచివాలయాల సర్వేయర్లు, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

గర్భిణికి రక్తదానం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని అమనుగుడి పాడు గ్రామానికి చెందిన పరిషది నాగలక్ష్మి అనే మహిళకు నెలలు నిండటంతో కాన్పు నిమిత్తం యర్ర గొండపాలెంలోని రవీంద్ర హాస్పిటల్‌లో చికిత్స నిమిత్తం చేరింది. ఆమెకు సిజేరియన్ ఆపరేషన్ చేయాల్సి వచ్చింది. ఐతే ఆమెకు రక్తం తక్కువగా ఉండటంతో రక్తం అవసరమైంది. ఏ పాజిటివ్ రక్తం అవసరం పడగా వారి కుటుంబ సభ్యులు ముస్లిం యూత్ సొసైటీని సంప్రదించారు. సొసైటీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ వెంటనే స్పందించి జిల్లెల ఆత్మరెడ్డి ద్వారా ఏ పాజిటివ్ రక్తం దానం చేయించారు.

ఎస్‌ఐకు సన్మానం

ప్రజాశక్తి-అర్ధవీడు

అర్ధవీడు పోలీస్‌స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ ఎం.వెంకటేశ్వరనాయక్ ఇటీవల జరిగిన బదిలీల కారణంగా మార్కాపురం రూరల్ పోలీస్‌స్టేషన్కు బదిలీ అయ్యారు. సబ్ ఇన్స్పెక్టర్‌కు అర్ధవీడు తెలుగుదేశం నాయకులు వీడ్కోలు సన్మాన సభ ఏర్పాటు చేసి.. శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మండ్ల రంగయ్య, మారెడ్డి రంగారెడ్డి, గాదం చెంచిరెడ్డి, ఎస్.కె.రహిమాన్, కటికల రవికుమార్, రమణ పాల్గొన్నారు.

నూరు శాతం పథకాల కోసమే..

ప్రజాశక్తి-శింగరాయకొండ

ప్రజలకు నూరు శాతం పథకాలు అందాలన్న ఉద్దేశంతో సిఎం జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించినట్లు కొండపి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. బుధవారం కనుమల్లలో సింగరాయకొండ 2వ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు హాజరై ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ సిహెచ్.ఉష, ఎండిఓ షేక్.జమీఉల్లా, కనుమల్ల సర్పంచ్ మలినేని ఇందిరా, ఎంపిపి కట్ట శోభారాణి, వైఎస్ఎంపిపి సామంతుల రవికుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారమే 'గురుకులం'లో సీట్లు

ప్రజాశక్తి-శింగరాయకొండ

ప్రభుత్వ నిబంధన ప్రకారమే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సీట్లు రావడం జరుగుతుందని జిల్లా కోఆర్డినేటర్ డి.జయ అన్నారు. బుధవారం విద్యార్థినులకు కౌన్సిలింగ్లో భాగంగా జిల్లాస్థాయి విద్యార్థినిలు సింగరాయకొండ పాఠశాలకు వచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. కంభం 30 సీట్లు, దూపాడు 50, రామవరం 13, కొండేపి 5, రాచర్ల 39 సీట్లకు కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

108 వాహనం ప్రారంభం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలో 108 నూతన వాహనాన్ని కొండేపి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి కట్ట శోభారాణి, వైఎస్ఎంపిపి సామంతుల రవికుమార్‌రెడ్డి, తన్నీరు సుబ్బారావు, మాదాల శంకర్, పఠాన్ రియాజ్, 108 సిబ్బంది శివరాం, మస్తాన్, వేణు, నాగేశ్వరరావు, సౌజన్య పాల్గొన్నారు.

ఉచితంగా సర్టిఫికెట్లు అందజేత

ప్రకాశం-పొదిలి

జగనన్న సురక్ష పథకం ద్వారా అర్హులందరికీ ఉచితంగా సర్టిఫికెట్లు అందిస్తున్నట్లు ఏపీ మినరల్స్ అండ్ మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కేవీ.రెడ్డి అన్నారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీకృష్ణ, సర్పంచ్ కసిరెడ్డి కోటిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ హనీమూన్ శ్రీను, మండల కన్వీనర్ పేరం సుభాష్ పాల్గొన్నారు.

సిఎ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ

ప్రజాశక్తి-పొదిలి

చార్టెడ్ అకౌంట్ ఫలితాల్లో పొదిలి మండలం కాటూరిపాలెం గ్రామానికి చెందిన విద్యార్థి కొల్లూరి దుర్గారావు ఉత్తమ ఫలితాలు సాధించాడు. నిన్న ప్రకటించిన సిఏ ఫలితాల్లో ఈ గ్రామానికి చెందిన కొల్లూరి నారాయణ, తిరుపతమ్మల కుమారుడు కొల్లూరి దుర్గారావు మంచి ఉత్తీర్ణత సాధించడంతో పలువురు దుర్గారావును అభినందించారు.

చెడు వ్యసనాలకు బానిస కావొద్దు: ఎస్‌ఐ

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

యువత మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని హనుమంతునిపాడు ఎస్ఐ పులి శివనాగరాజు అన్నారు. మండలంలోని దొడ్డిచింతల, కూటగుండ్ల, సీతారాంపురం తదితర గ్రామాలలో యువతకు అవగాహన కల్పించారు. ఎవరైనా గ్రామాలలో అనుమానితులుగా కనిపించినప్పుడు వెంటనే 100కు డయల్ చేసి.. పోలీస్ వారికి తెలియజేయాలన్నారు.

భూములు నష్టపోతున్న

రైతులందరికీ పరిహారం అందించాలి

ప్రజాశక్తి-సిఎస్‌పురం రూరల్

బివికె గ్రీన్‌ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులందరికీ నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులును కోరారు. బి.వి.కె గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణంలో కోల్పోతున్న భూములకు పరిహారం అంచనాలను తయారు చేసేందుకు మండలంలోని ఏ కొత్తపల్లి, అంబవరం, సీఎస్‌పురం గ్రామాల పరిధిలో భూములను జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు జాయింట్ కలెక్టర్‌ను కలిశారు. అసైన్మెంట్ భూములు, చుక్కల భూములు కోల్పోతున్న రైతులకు కూడా నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా బోయమడుగుల అంబవరం సర్పంచులు కొండయ్య, బొట్ల చిరంజీవి, ఉప సర్పంచ్ మిరియమ్ వెంకటేశ్వర్లు, సిఎస్పురం మాజీ సర్పంచ్ మన్నేపల్లి రవణమ్మ, మన్నేపల్లి చిన్ని, సంగీశెట్టి వాసు, పలువురు రైతులు జాయింట్ కలెక్టర్ ను కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో అజయ్ కుమార్ తహసిల్దార్ ఎస్.కె నాగుల్ మీరా, వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

జేసీతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ఎకరాకు రూ.25 లక్షల పరిహారమివ్వాలి

జేసీ శ్రీనివాసులుకు రైతుల విజ్ఞప్తి

ప్రకాశం-పొదిలి

ప్రకాశం జిల్లా పొదిలి మండలం ఉప్పలపాడు సమీపంలో నిర్మించనున్న విజయవాడ – బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ హైవే లో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు 25 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని రైతులు అధికారులను డిమాండ్ చేశారు. బుధవారం ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసరావు ఈ హైవేలో భూములు పోతున్న రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు ఎవ్వరూ నష్ట పోనవసరం లేదని భూమి కోల్పోయిన ప్రతి రైతుకు పరిహారం అందిస్తామన్నారు. ప్రభుత్వ మార్కెట్ ధర ప్రకారం భూముల విలువ మేరకు నష్ట పరిహారం అందిస్తామని తెలియజేసారు. ఎక్స్ ప్రెస్ హైవే కు భూసేకరణ పూర్తి అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు నష్టపరిహారం పెంచాలని కోరారు. ఎకరాకు రూ.9.5 లక్షలు మాత్రమే ప్రభుత్వం ఇస్తుందని, ప్రైవేటు మార్కెట్ లో ఇక్కడ ఎకరా 50 లక్షల నుంచి 80 లక్షలు దాకా పలుకుతుందని తెలిపారు. రైతుల మీద పెద్దమనస్సుతో కనీసం ఎకరాకు 25 లక్షలైన నష్టపరిహారం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఆర్డీఓ అజయ్ కుమార్, పొదిలి తహశీల్దార్ అశోక్ రెడ్డి, ఇన్చార్జి ఆర్.ఐ కిలారి సుబ్బారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జేసీతో మాట్లాడుతున్న రైతులు

సర్టిఫికెట్లు పొందడం సులభం

వైసిపి సీనియర్ నాయకులు పాకనాటి మహానందరెడ్డి

ప్రజాశక్తి-మద్దిపాడు

గతంలో ప్రభుత్వ కార్యాలయాల నుండి ధ్రువీకరణ పత్రాలు పొందాలంటే చాలా కష్టంగా ఉండేదని, జగనన్న సురక్ష పథకం ద్వారా సర్టిఫికెట్లు సులభంగా అర్హులకు చేరుతున్నాయని వైసిపి సీనియర్ నాయకులు పాకనాటి మహానందరెడ్డి అన్నారు. మండల పరిధిలోని నేలటూరు గ్రామ సచివాలయంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ జి.రజనీకుమారి, పిఓపిఆర్డీ సి.హెచ్.వి.సుబ్బారావు, సర్పంచ్ వడ్డేల మహాలక్ష్మి, ఉప సర్పంచ్ మహానందరెడ్డి, నాయకులు అచ్యుతరెడ్డి, పంచాయతీ కార్యదర్శి కె.వి.సుధాకర్‌రావు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి-కనిగిరి

అధికారుల సూచనల మేరకు సస్యరక్షణ చర్యలు చేపడితే పంటలలో అధిక దిగుబడులు సాధించవచ్చని కనిగిరి ఏడిఏ ఈవి వెంకటరమణ తెలియజేశారు. కనిగిరి మండలం నందనమారెళ్లలో ఖరీఫ్ సీజన్లో పంటల యాజమాన్య పద్ధతులపై రైతులకు వ్యవసాయశాఖ, ఎఫ్‌జిపి ద్వారా వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాల సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఐకెపి ఏపిఎం జీవరత్నం, సిసి కె.శ్రీనివాసులు, ఏవో జోష్నాదేవి పాల్గొన్నారు.

గ్రంథాలయాన్ని సందర్శించిన విద్యార్థులు

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక శాఖ గ్రంథాలయాన్ని నిర్వాహకులు గుమ్మడి వర్ధనరాజు ఆధ్వర్యంలో శింగరాయకొండలోని మలినేని సుశీలమ్మ ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజి విద్యార్థులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా క్లీన్ అండ్ గ్రీన్ ఇన్విరాల్‌మెంట్‌లో భాగంగా పుస్తకాలను చక్కగా సర్దారు. పరిసరాలను శుభ్రంగా క్లీన్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను గ్రంథాలయ నిర్వాహకులు గుమ్మడి వర్ధనరాజు అభినందించారు.

ఎస్‌జిపిఎ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

ప్రజాశక్తి-చీమకుర్తి

ఎస్‌జిపిఏ చీమకుర్తి మండల అధ్యక్షకార్యదర్శులుగా మద్రి లక్ష్మీనారాయణ, బండ్ల దేవిడ్‌ను ఎన్నుకున్నారు. బుధవారం స్థానిక దామారి రామిరెడ్డి భవనంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కోశాధికారిగా పి.సుబ్బారావు, అసోసియేటెడ్ అధ్యక్షులుగా ఎస్‌కె ఆజాద్, గౌరవాధ్యక్షులుగా యు.నారాయణరావు, ఉపాధ్యక్షులుగా దొంతు సోమయ్య, ఆర్ రమణారెడ్డి, సిహెచ్ నాంచారయ్య, బి వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీలుగా ఆర్ సుబ్బారావు, హరికుమారి, కె.సుబ్బారావు, ఎస్‌కె ఖాదర్‌వలి, అడ్వయిజర్‌గా డి పుల్లయ్య, గోపి, సభ్యులుగా 12 మందిని ఎన్నుకున్నారు. జిల్లా ఎన్నికల అధికారిగా రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

'సురక్ష'ను సద్వినియోగం చేసుకోవాలి

శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-తర్లుపాడు

జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మండలంలోని కలుజువ్వలపాడు సచివాలయంలో, తర్లుపాడు సచివాలయంలో బుధవారం ఏర్పాటుచేశారు. కలుజువ్వలపాడు సచివాలయంలో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు కుందురు పాల్గొన్నారు. తర్లుపాడు సచివాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపిపి సూరెడ్డి భూలక్ష్మి పాల్గొన్నారు. లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో కలుజువ్వలపాడు సర్పంచ్ శిఖామణి, తర్లుపాడు సర్పంచ్ పల్లెపోగు వరాలు, రాగసముద్రం సర్పంచ్ టి.రమణారెడ్డి, జగన్నాధపురం గ్రామ సర్పంచ్ గంటా వెంకటరెడ్డి, ఎంపిటిసిలు తిరుపతిరెడ్డి, వి.అంకమ్మ, గ్రామ ఉపసర్పంచ్ వెన్నా సత్యనారాయణరెడ్డి, ఎంపిడిఓ ఎస్.నరసింహులు, తహశీల్దార్ అబ్దుల్ హమీద్, డిటి ఇబ్రహీంఖలీల్, ఇఓఆర్‌డి అమరేశ్వరరావు, మండల వైసిపి నాయకులు ఎం.కొండారెడ్డి, కె.రామాంజనేయరెడ్డి, కె.రామకృష్ణారెడ్డి, పి.ఎబినేజర్, సచివాలయ కార్యదర్శులు వి.అచ్యుతరావు, కె.సుభాకర్‌బాబు పాల్గొన్నారు.

సిఎస్‌పురం రూరల్: మండలంలోని కోయిలంపాడు, నల్లమడుగుల గ్రామాలలో బుధవారం జగనన్న సురక్ష పథకం గ్రామసభలు నిర్వహించారు. అర్హులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచులు షేక్ ఖాదర్బీబుజ్జి, సూరి పోగు రాజమ్మ, ఎంపీడీవో ఈశ్వరమ్మ, తహసిల్దార్ నాగుల్ మీరా, ఎంపీటీసీలు ముడుమాల రామలక్ష్మమ్మ, బైరెడ్డి తిరుపతిరెడ్డి, సర్పంచులు రాధాకృష్ణారెడ్డి, బొట్ల చిరంజీవి పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందజేస్తున్న శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి

కొనకనమిట్ల: జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షులు మూరబోయిన మురళీకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని కాట్రగుంట, వద్దిమడుగు గ్రామాలలో సురక్ష పథకం ద్వారా లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ మురళీకృష్ణ, వైఎస్ఎంపిపి జెనిఫా, తహశీల్దార్ బిఆర్ఎల్ వి.ప్రసాద్, ఇఓఆర్ డి జనార్దన్, సచివాలయ కన్వీనర్ సురవరపు పెద్దవెంకటరెడ్డి, విఆర్‌ఓలు రమేష్ తదితరులు పాల్గొన్నారు. వద్దిమడుగులో సురక్ష కార్యక్రమంలో జడ్పిటిసి అక్కి దాసరి ఏడుకొండలు, ఎంపిడిఓ అద్దంకి శ్రీనివాసమూర్తి, సర్పంచ్ పిన్నిక పిచ్చయ్య, ఎంపిటిసి చక్కర వెలుగొండయ్య, మండల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, విఆర్‌ఓ ఆనంద్‌బాబు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు: జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం టంగుటూరులో వైసిపి కొండపి నియోజికవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పి.కోటేశ్వరమ్మ, మండల ఇన్‌చార్జి చింతపల్లి హరిబాబు,టంగుటూరు గ్రామ సర్పంచ్ మద్దిరాల మమత, ఎంపిడిఓ పి.రత్నజ్యోతి పాల్గొన్నారు.

పెద్దారవీడు: సమస్యలకు సత్వరమే పరిష్కారం కావడానికే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తోందని ఎంపిడిఓ నాసర్‌రెడ్డి అన్నారు. పెద్దారవీడు మండల కేంద్రంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సర్పంచి దుగ్గెం చెన్నమ్మ అధ్యక్షత వహించారు. అనంతరం వివిధ సమస్యలకు సంబంధించిన 300 సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు బి.ప్రవీణ్‌కుమార్, వి.సుగంధర్, ఎంపిటిసి గొట్టం రాజనారాయణమ్మ, సచివాలయ కన్వీనర్లు వెన్నా కాశిరెడ్డి, పొందుగుల సుబ్బారెడ్డి, జిల్లా సేవాదళ్ కార్యదర్శి కాసు వెంకటరెడ్డి, గొట్టం వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి- కొల్లూరు

అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షురాలు కామేశ్వరి డిమాండ్ చేశారు. స్థానిక బాబు జగజ్జీవన్ రావ్ కమ్యూనిటీ హాల్‌లో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ సమావేశం బుధవారం నిర్వమించారు. ఈ సందర్భంగా కామేశ్వరి మాట్లాడుతూ ఐసిడిఎస్ పరిరక్షణ, అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పింఛను, పిఎఫ్. ఇఎస్ఐ గ్రాడ్యుటి అమలు చేయాలన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10 కోరికల దినం పాటించి, దేశవ్యాప్తంగా పోరాటాలను ఉధృతం చేయాలని

మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

అఖిల భారత కమిటీ పిలుపునిచ్చినట్లు తెలిపారు. గత 48 సంవత్సరాలుగా గర్భిణులకు, బాలింతలకు చిన్న పిల్లలకు సేవలు అందిస్తున్న అంగన్‌వాడీలకు కనీసం ఉద్యోగ భద్రత లేదన్నారు. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10,11 తేదీల్లో 36 గంటల పగలు, రాత్రి కలెక్టరేట్ల వద్ద ధర్నాలు నిర్వహించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. అగన్‌వాడీల యూనియన్ గౌరవాధ్యక్షుడు బి. ఆగస్టిన్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు పూర్తయినప్పటికీ అంగన్‌వాడీ సమస్యల పరిష్కరించలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బి.సుబ్బారావు. బసవమ్మ పాల్గొన్నారు

మాజీ ఎమ్మెల్యే కందులకు పరామర్శ

ప్రజాశక్తి-వెలిగండ్ల

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌చార్జి కందుల నారాయణరెడ్డిని టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి దొడ్డ వెంకట సుబ్బారెడ్డి బుధవారం పరామర్శించారు. ఆ సందర్భంగా కందుల ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. కందులను పరామర్శించిన వారిలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గవర్నర్ గట్ల హరికష్ణ, టిడిపి సీనియర్ నాయకులు వివి.మనోహర్‌రావు,

కందుల పరామర్శిస్తున్న దొడ్డా వెంకటసుబ్బారెడ్డి

టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్ తదితరులు ఉన్నారు.

నర్సరీలు పరిశీలన

ప్రజాశక్తి-మద్దిపాడు

ఖరీఫ్ సీజన్‌లో మిరప నారు కొనుగోలు చేసే రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని ఉద్యాన శాఖ అధికారి డి.ప్రత్యూష తెలిపారు. మండల పరిధిలోని కొలచనకోట, వెల్లంపల్లి, గుళ్ళపల్లి గ్రామాల్లోని నర్సరీలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యూష మాట్లాడుతూ నర్సరీని ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరూ లైసెన్స్ తీసు కోవాలన్నారు. మిరప విత్తనాలకు సంబంధించిన వివరాలను , మిరప నారు అమ్మకం, వివరాలను, నారుమడిలో చేసే నిర్వాహక పనులను ప్రతి నర్సరీ నిర్వాహకులు రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు, నర్సరీ నిర్వాహకులు పాల్గొన్నారు.

సూరవరపుపల్లిలో నిర్మించిన సిమెంట్ రోడ్డు

సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తి

యద్దనపూడి : మండల పరిధిలోని సూరవరపుపల్లి గ్రామంలో రూ.11లక్షలతో సిమెంట్ రోడ్డును నిర్మించినట్లు గ్రామ సర్పంచి సన్నెబోయిన వెంకటప్పయ్య తెలిపాడు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా రూ.8లక్షలు,15వ ఆర్థిక సంఘం నిధులు రూ.3లక్షలు కలిపి మొత్తం రూ.11 లక్షలతో 220 మీటర్ల పొడవున రోడ్డును నిర్మించినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న వైసిపి పర్చూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణ మోహన్‌కు గ్రామ సర్పంచి సన్నెబోయిన వెంకటప్పయ్య,ఉపసర్పంచి కనకం వీరాంజనేయులు ధన్యవాదాలు తెలిపారు.

తొలి పద్యశాసనం పరిశీలన

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి పట్టణంలోని ప్రధాన రహదారిపై శ్రీ కమటేశ్వరాలయం వెనుక వైపు ఉన్న తొలి పద్యశాసనాన్ని చరిత్రకారులు బుధవారం సందర్శించారు. ప్లీజ్ ఇండియా ఫౌండేషన్ సిఇఒ డాక్టర్ ఈమని శివ నాగిరెడ్డి, ప్రకాశం, బాపట్ల జిల్లాల చరిత్రకారులు విద్వాన్ డాక్టర్ జ్యోతి చంద్రమౌళి, ప్రముఖ జర్నలిస్ట్ బుద్ధవనం, ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య కామటేశ్వర ఆలయాన్ని, పండరంగుడి శాసనాన్ని సందర్శించారు. ఇది తొలి తెలుగు పద్య శాసనమని, తూర్పు చాళుక్య రాజుల మూడో గుణగ విజయాదిత్యుని సేనా నాయకుడైన అద్దంకి పాండురంగడు 12వ బోయ కొట్టుములను జయించి, కందుకూరును బెజవాడ లాగా అభివద్ధి చేసి ధర్మవరానికి చెందిన తన గురువైన

శాసనాన్ని పరిశీలిస్తున్న చరిత్ర కారులు

ఆదిత్య భటారాకునికి చెందిన 80 పుట్ల భూమిని దానం చేసినట్లు క్రీస్తుశకం 848 సంవత్సరం శాసనంలో ఉందని జ్యోతి చంద్రమౌళి వివరించారు. ఇంతటి చారిత్రక ప్రాధాన్యత గల ఈ తెలుగు పద్య శాసనాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాఠ్యాంశంగా చేర్చాలని ఈమని శివనాగిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మోటుపల్లి హరితేజ, సొసైటీ కార్యదర్శి, దశరథ రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైట్ బర్లీ పొగాకుకు డిమాండ్

క్వింటా ధర రూ.14 వేలు

ప్రజాశక్తి-పర్చూరు

వైట్ బర్లీ పొగాకు డిమాండ్‌గా ఉంది. ధర అనూహ్యం పెరగటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తొలి రెండు వలపుల ఆకు ధర కొంత తక్కువగా ఉంటుంది. గతంలో క్వింటా పొగాకు అత్యధికంగా రూ.5 వేలకు కొనుగోలు చేశారు. ఈ ఏడాది క్వింటా రూ. 7 వేల నుంచి రూ.8 వేలు పలుకుతుంది. గత డిశంబరులో తుఫాను కారణంగా కురిసిన వర్షాలకు పైరు కొంత మేర దెబ్బతింది. తేమశాతం ఎక్కువై కొన్ని ప్రాంతాల్లో పంట ఉరకెత్తింది. రబీలో రైతులందరూ ఒకేసారి పొగాకు నాటేందుకు

ముందుకొచ్చారు. దీంతో పొగనారుకు డిమాండ్ ఏర్పడింది. బాపట్ల జిల్లాలో వైట్ బర్లీని పర్చూరు వ్యవసాయ సబ్ డివిజన్‌లోనే అత్యధికంగా సాగు చేస్తారు. ఈ ప్రాంతంలో సాధారణ సాగు విస్తీర్ణం 10,672 యకరాలు కాగా 12,482 యకరాల్లో సాగు చేశారు. ప్రస్తుతం క్వింటా ధర రూ.14 వేలు పలుకు తుంది. ఎకరానికి రూ. 1.10 లక్షల నుంచి రూ.1.30 లక్షల మేర పెట్టుబడి పెట్టారు. ఎకరానికి 14 నుంచి 15 క్వింటాళ్ళు దిగుబడి వచ్చింది. గుల్ల పొగాకు సైతం కూడా కొనేందుకు వ్యాపారులు ముందుకొస్తున్నారు. దీంతో వైట్ బర్లీకి ఉన్న డిమాండ్ తెలుస్తుంది. కొన్ని దేశాల్లో క్రాప్ హాలిడే పాటించారు. వైద్యంలో కూడా వైట్ బర్లీని ఉపయోగిస్తున్నారు. అందువల్లే వైట్ బర్లీకి డిమాండ్ పరిగినట్లు రైతులు చెబుతున్నారు.

గుండ్లకమ్మ ప్రాజెక్టుకు మరమ్మతులు చేయాలి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

గుండ్లకమ్మ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి వెంటనే మరమ్మతులు పూర్తి చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి. హనుమారెడ్డి డిమాండ్ చేశారు. నాగులుప్పలపాడు సాయిబాబా ఆలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా హనుమారెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి 13 సంవత్సరాలు దాటినట్లు తెలిపారు. నేటికీ కాలువల ద్వారా ఒక ఎకరానికి కూడా నీరు అందించిన దాఖలాలు లేవన్నారు. భూములు, గృహాలు కోల్పోయిన నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించకపోవడం దారుణమన్నారు. ప్రాజెక్టు గేట్లు దెబ్బతిని నెలల గడుస్తున్నా మరమ్మతులు చేపట్టక పోవడం విచారకరమన్నారు. సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఈనెల 20న ప్రాజెక్టు వద్ద సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కొరిశపాడు, నాగులుప్పలపాడు మండల రైతు నాయకులు కూనంనేని నాగార్జునరావు, హరిబాబు, చెరుకూరి వాసు, వెంకట్రావు, కొల్లూరి ఆంజనేయులు, చిరుకూరి ఆంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

నాగానంద స్వామి ఆరాధన

వేటపాలెం : వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ రావూరిపేటలోని నాగానందాశ్రమంలో దేవన నాగానంద స్వామి 108వ ఆరాధన మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు చల్లా లక్ష్మణరావు ఆధ్వర్యంలో నాగానంద స్వామి వారసులు దేవన నాగేశ్వరరావు, విజయలక్ష్మి దంపతులు, కుటుంబసభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.తొలుత కమిటీ ఆధ్వర్యంలో నాగానంద స్వామి, స్వామి గుప్తా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు దేవన పూర్ణచంద్రరావు, గుత్తి మోహనరావు, గుత్తి వీరబ్రహ్మం, దేవన భాస్కరరావు, యారాసు సతీష్ బాబు, పింజల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

9 నుంచి చేతి రాతపై శిక్షణ

పంగులూరు : విద్యార్థులు మంచి చేతిరాత శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని గంగవరం బాలల విద్య, వైజ్ఞానిక వేదిక కన్వీనర్ ఆత్మకూరి సుబ్బారావు కోరారు. ఇంకొల్లు మండలం గంగవరం గ్రామంలోని మంచాల వెంకటరామయ్య, రంగమ్మ కళ్యాణ మండపంలో ఈనెల 9 నుంచి 16 వరకూ విడివిడిగా రెండు రోజుల పాటు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు మంచి చేతి రాతపై శిక్షణణిస్తున్నట్లు సుబ్బారావు తెలిపారు. ఎనిమిదవ తరగతి ఆపై తరగతులు చదువుతున్న విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. శిక్షణలో భాగంగా గుడ్ హ్యాండ్ రైటింగ్ ఇన్స్టిట్యూట్ శిక్షకులచే శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిని విద్యార్థులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఇన్‌ఛార్జి ఎంఇఒగా వస్త్రం నాయక్

బల్లికురవ రూరల్ : బల్లికురవ ఇన్‌ఛార్జి ఎంఇఒగా వస్త్రం నాయక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎంఇఒను అధికారులు సస్పెండ్ చేశారు. ఆయన స్థానంలో ఇన్‌ఛార్జి ఎంఇఒగా వస్త్రం నాయక్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఇఒను ఉపాధ్యాయులు శ్రీనివాసరావు శేషగిరి కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

అందుబాటులో వరి విత్తనాలు

ప్రజాశక్తి-చెరుకుపల్లి

మండల పరిధిలోని రైతు భరోసా కేంద్రాలలో బిపిటి రకం వరి విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు ఎఒ బాలాజీ గంగాధర్ తెలిపారు. 25 కేజీల బస్తా రూ. 822.50 పైసలకు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. విత్తనాలు కావాల్సిన రైతులు రైతు భరోసా కేంద్రాలలో సంప్రదించాలన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

బాపట్లలో వీధుల పేర్లపై

7న రాజకీయ పార్టీలతో సమావేశం

సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

ప్రజాశక్తి-బాపట్ల

జిల్లా కేంద్రమైన బాపట్లలో వీధులు, రహదారుల పేర్లపై ఈ నెల ఏడున ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలతో కలిసి వివిధ ప్రతిపాదనలు ఎజెండాగా రాజకీయ పార్టీల సమావేశం జరగనుందని సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య తెలిపారు. బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో రహదారులు కూడలి ప్రాంతాల నామకరణాలపై ప్రజాసంఘాలు రాజకీయ పార్టీలతో కలిసి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేయడం జరుగుతుందన్నారు. ప్రధానంగా బాపట్లలో కమ్యూనిస్టు ఉద్యమ నేత బాపట్ల ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుండి ఆనాటి పాలకుల తూటాలకు బలైన చివుకుల శేషశాస్త్రి తొలిసారిగా మునిసిపల్ కార్మికుల యూనియన్ బాపట్లలో ఏర్పాటు చేసి వారి సమస్యల కోసం పోరాటం చేశారన్నారు. అంతటి ఉద్యమ యోధుడి గుర్తింపుగా బాపట్ల చీలు రోడ్డు సెంటర్‌ను చివుకుల శేషశాస్త్రి చౌక్ గా నామకరణం చేయాలన్నారు. సిపిఎం తరపున 7న జరిగే సమావేశంలో రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలతో కలిపి సిపిఎం మునిసిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించడం జరుగుతుందన్నారు. అందుకు ప్రజాసంఘాల నాయకులు, రాజకీయపార్టీల నాయకులు ఈ సమావేశంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు నూతల పాటి కోటీశ్వరరావు, వై.భాస్కరరావు, కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రసాద్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి మధు

పిఎల్‌ఆర్ ప్రసాద్ మృతి

- నివాళులర్పించిన ప్రముఖులు - నేడు అంత్యక్రియలు

ప్రజాశక్తి-ఒంగోలు

పిఎల్‌ఆర్ బ్రదర్స్ వ్యాపార సంస్థల అధినేత పంగులూరి ప్రసాద రావు(63) బుధవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. ఒంగోలులోని కేశవస్వామినగర్‌లోని ఆయన స్వగృహంలో కన్నుమూశారు. ఆయనకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన సతీమణి కూడా రెండేళ్ల క్రితం చనిపోయారు. చీమకుర్తి మండలం, కేవీపాలెంకు చెందిన ప్రసాద్ తన సోదరులతో కలిసి గ్రానైట్, కంకర, క్వారీయింగ్ వ్యాపారాల్లో గత మూడు దశాబ్దాలుగా మంచి పేరున్న వ్యాపారవేత్తగా ఎదిగారు. ప్రజాఉద్యమాలకు చేదోడువాదోడుగా ఉన్నారు.

పంగులూరు ప్రసాదరావు (ఫైల్)

పిఆర్‌ఎల్ ప్రసాద్‌గా అందరికీ సుపరిచితులు. ఆయన భౌతికకాయాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి పి.మధు సందర్శించి.. నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. సిపిఎం సీనియర్ నాయకులు వై.సిద్దయ్య, జాలా అంజయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, జిల్లా కార్యదర్శివర్గసభ్యులు పూనాటి ఆంజనేయులు, ఎస్‌కే.మాబు, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, కేవీపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్రమాల్యాద్రి, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు జయరాం, పమిడి వెంకట్రావు, నగరకార్యదర్శి జీ.రమేష్ పలువురు నేతలు సందర్శించి నివాళులర్పించారు. పలువురు గ్రానైట్ రంగంలోని ప్రముఖులు నివాళులర్పించారు. ప్రసాద్ సోదరుడు పి.ప్రభాకర్ నవ తెలంగాణా పత్రిక సిజిఎంగా పనిచేస్తున్నారు. ప్రభాకర్‌తో పాటు ప్రసాద్ కుమారుడు అన్వేష్, పి.శ్రీకాంత్‌ను నేతలు పరామర్శించారు. గురువారం ఉదయం ఆయన అంత్యక్రియలకు కుటుంబసభ్యులు అన్ని ఏర్పాట్లూ చేశారు.

విద్యాలయాలకు ఆర్టీసీ బస్సులు మంజూరు

- రాజంపల్లి కేంద్రీయ విద్యాలయానికి రెండు...
- మిట్టమీదిపల్లి మోడల్ స్కూల్‌కు మూడు బస్సులు
- వెల్లడించిన మంత్రి డాక్టర్ సురేష్

ప్రజాశక్తి-మార్కాపురం

పెద్దారవీడు మండలంలోని రాజంపల్లి వద్దగల కేంద్రీయ విద్యాలయం, మార్కాపురం మండలంలోని మిట్టమీదిపల్లి వద్దగల ఎపి మోడల్ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఆర్టీసి బస్సు సౌకర్యం లేక పోవడంతో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు, సిపిఎం నాయకులు ఆందోళనకు దిగారు. పట్టణ ఎస్ఐ శశికుమార్ ఆందోళనకారులపై దురుసుగా ప్రవర్తించడంపై అక్కడి వారంతా అవాక్కయ్యారు. అదుపులోకి తీసుకున్న సిపిఎం నాయకుడు ఏనుగుల సురేష్‌ను విడుదల చేయాలని ఆందోళనకారులంతా మార్కాపురం ఎమ్మెల్యే కుందురు ఇంటిని ముట్టడించారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి సురేష్ ఇల్లు కూడా అక్కడే కావడంతో ఆందోళనకారుల సెగ తగిలింది. ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి చొరవతో పోలీసుల అదుపులో ఉన్న ఏనుగుల సురేష్‌కుమార్‌ను విడుదల చేశారు. ఈ విషయంపై మంత్రి సురేష్ కూడా తీవ్రంగా స్పందించారు. ఒంగోలులోని ఆర్టీసి ఆర్ఎంతో పాటు మార్కాపురం డిపో మేనేజర్ ఎఎస్ నరసింహులుతో మాట్లాడారు. రాజంలిపల్లి వద్దగల కేంద్రీయ విద్యాలయానికి రెండు బస్సులు, మిట్టమీదిపల్లి వద్దగల ఎపి మోడల్ స్కూల్‌కు మూడు బస్సులను మార్కాపురం నుంచి నడిపించాలని ఆదేశించారు. డిపో మేనేజర్ నరసింహులు కూడా విద్యార్థుల కోసం గురువారం నుంచే నడుపుతున్నట్లు ప్రకటించారు. రాజంపల్లి కేంద్రీయ విద్యాలయం విద్యార్థుల కోసం గురువారం నుంచి రెండు బస్సులు నడిపేందుకు ఆర్టీసీ అధికారులు ఏర్పాట్లు చేశారు. మార్కాపురంలో విద్యార్థులు ఆందోళన నిర్వహించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ వెంటనే ఆర్టీసీ మార్కాపురం డిఎం, ఒంగోలు ఆర్ఎంతో మాట్లాడారు. తక్షణమే విద్యార్థుల కోసం బస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మార్కాపురం నుంచి ఉదయం 6.30 నిముషాలకు బయలుదేరే బస్సు వయా పెద్దారవీడు మీదుగా వెళ్తుందని, 7.15 నిముషాలకు వయా కుంట మీదుగా ఒక బస్సు బయలుదేరుతుందని అధికారులు తెలిపారు. అలాగే మిట్టమీదిపల్లి మోడల్ స్కూల్ విద్యార్థుల కోసం ప్రస్తుతం నడుస్తున్న రెండు బస్సులతో పాటు మంత్రి సురేష్ సూచన మేరకు అదనంగా మరో బస్సు ఏర్పాటు చేస్తామని ఆర్టీసీ అధికారులు తెలిపారు. 20 కిలోమీటర్ల పరిధిలోని విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పిస్తామని ఆర్టిసి అధికారులు తెలిపారు.

సాగర్ నీరు కోసం 15 లక్షలు మంజూరు

కేంద్రీయ విద్యాలయం విద్యార్థులకు సాగర్ నీరు అందించేందుకు పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రతిపాదనతో ఎంపీ నిధుల నుంచి రూ. 15 లక్షలు రూపాయలు మంజూరయ్యాయి. దూపాడు నుంచి సరఫరా అవుతున్న సాగర్ నీరు చట్లమిట్ల సంపు నుంచి కేంద్రీయ విద్యాలయానికి సరఫరా చేసేందుకు మంత్రి సురేష్ చొరవ చూపి ఎంపీ మాగుంటకు ప్రతిపాదించారు. ఈ మేరకు ఎంపీ గ్రాంటు రూ. 15 లక్షల నిధులను మంజూరు చేశారు. విద్యార్థులకు సాగర్ నీరు అందించేందుకు కృషి చేసిన మంత్రి సురేష్‌కు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

వెంకాయమ్మ కుటుంబానికి

న్యాయం జరగకుంటే ఆందోళన

బాధితురాలిని పరామర్శించిన ఎమ్మెల్యే గొట్టిపాటి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వెంకాయమ్మ కుటుంబసభ్యులకు న్యాయం జరగకపోతే పెద్దఎత్తున ఆందోళన చేసేందుకు వెనుకాడబోమని ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్ హెచ్చరించారు. అద్దంకిలో పోలీస్ స్టేషన్ ఎదుట ఆత్మహత్యకు యత్నించిన వెంకాయమ్మను అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్ ఒంగోలు జిజిహెచ్‌లో పరామర్శించారు. వైద్యులను అడిగి ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. వెంకాయమ్మ భర్త తిరుపతి శ్రీనివాసరావు, వారి ఇద్దరు కుమార్తెలు ఎమ్మెల్యే ఎదుట బోరున విలపిస్తూ వైసిపి గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ గత కొద్దిరోజులుగా రేకుల ఇల్లు, ప్రహరీ, గడ్డివాము, రైతుభరోసా కేంద్రానికి అడ్డుగా ఉందని తొలగించాల్సిందేనని పట్టుబట్టారన్నారు. ఎంత బతిమిలాడినా ఒప్పుకోలేదని, తొలగించకపోతే కేసులు నమోదు చేయిస్తామని భయభ్రాంతులకు గురిచేశారన్నారు. ఇక చేసేది లేక స్థానిక అద్దంకి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్లామని, పోలీసులు ఫిర్యాదు తీసుకోకుండా గ్రామంలోని అధికార పార్టీ నేతల ఒత్తిడికి లోబడి తమని స్టేషన్లో కూర్చుబెట్టి ఇబ్బందులు గురిచేశారన్నారు. న్యాయం చేయాల్సిన పోలీసు అధికారులు కూడా తమపై జులుం ప్రదర్శించడంతో మనస్తాపానికి గురై స్టేషన్ ఆవరణలో వెంకాయమ్మ పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిందని ఎమ్మెల్యే ఎదుట కన్నీరుమున్నీరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి దళితులపై వేధింపులు, హత్యలు నిత్యకత్యమయ్యాయన్నారు. దళితుల ఓట్లతో గద్దెనెక్కిన జగన్ రెడ్డి, అదే దళితులపై దమనకాండ చేస్తున్నాడన్నారు. వేలాది మంది దళితులపై దాడులు చేశాడని, సామాన్యుడి నుండి శాసనసభ్యుని వరకు ప్రశ్నించిన ప్రతి దళితుడిపైనా దాడులకు తెగబడ్డారన్నారు. చీరాలలో కిరణ్, డాక్టర్ సుధాకర్, ఒక అనిత రాణి.. ఇలా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ప్రభుత్వ అధికారులు అధికారపార్టీ నేతల మెప్పుకోసం పనిచేయడం మానుకోవాలని హితవు పలికారు. ఇటీవల అద్దంకిలో పలువురి పోలీసుల పనితీరు సక్రమంగా లేదని, బాధితులకు అండగా ఉండాల్సిన అధికారులు ఇలా చేయడం సిగ్గుచేటన్నారు.

అంగన్‌వాడీల నిరసన పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఐసిడిఎస్‌కి బడ్జెట్ పెంచాలని, అంగన్వాడీలకి తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని కోరుతూ జులై 10 11 తేదీల్లో కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీల 36 గంటల నిరసన పోస్టర్‌ను బుధవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు తెలంగాణా కన్నా అదనంగా వేతనాలు ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. మాటతప్పను మడమ తిప్పను అన్న ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. అంగన్వాడీ సెంటర్లలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సరైన పౌష్టికాహారం అందేలా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పెంచాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని, 2017 నుండి పెండింగ్‌లో ఉన్న ప్రయాణచార్జీలు ఇవ్వాలని, సెంటర్లలో మౌళిక వసతులు కల్పించాలన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

48సంవత్సరాల నుండి పనిచేస్తున్న పెన్షన్, పి.యఫ్. ఇ.యస్.ఐ. సౌకర్యాలు లేవని, సర్వీసులో ఉండి చనిపోయిన వర్కర్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, , ఎక్స్ గ్రేషియా ఇవ్వాలన్నారు. అర్హులైన హెల్పర్లకు వెంటనే ప్రమోషన్స్ ఇవ్వాలని, మినీ వర్కర్లని మెయిన్ వర్కర్లుగా గుర్తించి జీతాలు ఇవ్వాలన్నారు. ఈ సమస్యలు పరిష్కారం కోసం ఈనెల 10, 11 తేదిలలో కలెక్టరేట్ వద్ద జరిగే 36గంటల నిరసనలో అంగన్‌వాడీలందరూ పాల్గొనాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కోశాధికారి కెవి సుబ్బమ్మ, కార్యదర్శులు పి.కల్పన, యం.ధనలక్ష్మి, నాయకులు ఎ.ప్రసన్న, రత్నకుమారి, షేక్ సైబీరియా బేగం పాల్గొన్నారు.